



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 242 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 9 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 242 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 9 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## రాసిపెట్టుకోండి... ఎవరినీ వదలం...

# మామూలుగా ఉండదు

### మరోసారి జగన్ వార్నింగ్

- వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టబోమన్న జగన్
- పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచన
- జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని హామీ



పెన్ పవర్ డెస్క్:వైసీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని, అలాంటి పోలీసు అధికారుల పేర్లు రాసుకోవాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తానని, 'జగన్ 2.0'లో వారికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలానికి చెందిన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలతో పాటు ఆయా జిల్లాల ముఖ్య నేతలతో జగన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... కేవలం వైసీపీని ప్రేమించినందుకు, అభిమానించినందుకు కార్యకర్తలు అనేక బాధలు పడుతున్నారని, వారి ఆవేదనను తాను చూస్తున్నానని అన్నారు. "మీ బాధలు చూస్తున్నాను. హామీ ఇస్తున్నాను. ఎవ్వరినీ వదలం. ఎక్కడున్నా సరే, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం" అని జగన్ స్పష్టం చేశారు.ప్రస్తుతం చంద్రబాబు, కొందరు పోలీసులు దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో, రేపు అదే మొలకెత్తుతుందని జగన్ వ్యాఖ్యానించారు. "ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు ఆనాడు ఎక్కడున్నా, రిటైరైనా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అది మామూలుగా ఉండదు" అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని, ప్రశ్నించకూడదనే ఉద్దేశంతో తప్పుడు కేసులు పెడుతున్నారని, తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. సంబంధం లేని వారిని కూడా కేసుల్లో ఇరికిస్తున్నారని, గతంలో ఇటువంటి రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ప్రజల్లో చులకన అయ్యారని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని జగన్ విమర్శించారు. ఈ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా వెంటనే

వివరాలు 2లో..

## కీలక నిర్ణయాలు తీసుకున్న

# ఏపీ కేబినెట్

- ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ధారిస్తూ తీర్మానం
- చెరువు మట్టిని రైతులకు ఉచితంగా తరలించేందుకు అనుమతి
- వేదికలపై తన పక్కన పవన్ కల్యాణ్ కూర్చునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అనేక కీలకమైన నిర్ణయాలకు ఆమోదముద్ర లభించిం ది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, పరిపాలనా పరమైన పలు అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి కీలక తీర్మానాలు చేసింది.రాష్ట్ర మంత్రివర్గం 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఆపరేషన్ నిర్వహించిన త్రివిధ దళాలను అభినందిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అదేవిధంగా, అమరావతిలో పునర్నిర్మాణ పనులను ప్రారంభించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేబినెట్ ధన్యవాదాలు తెలియజేసింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు

వివరాలు 2లో..

## ములుగులో మందుపాతర పేలుడు..

# ముగ్గురు పోలీసుల మృతి!

- ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు ఘటన
- మావోయిస్టుల కోసం కూంబింగ్ చేస్తుండగా దుర్ఘటన
- కర్రెగుట్టల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో అడవుల్లో గాలింపు



పెన్ పవర్ డెస్క్:ములుగు జిల్లాలో మావోయిస్టులు అమర్చినట్లు భావిస్తున్న మందుపాతర పేలిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు పోలీసులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు ధృవీకరించాల్సి ఉంది.వాజేడు మండల పరిధిలోని వెంకటాపురం మండల సరిహద్దుల్లో గల అటవీ ప్రాంతంలో ఈ సంఘటన

వివరాలు 2లో..

# ఇది ఊహాకందనిది

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

- ఆపరేషన్ సిందూర్" పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలు
- ఆపరేషన్ కచ్చితత్వం ఊహాకందనిదని, అత్యంత ప్రశంసనీయమని వ్యాఖ్య
- తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం, పలువురు ఉగ్రవాదులు హతం
- అమాయకులకు హాని కలగకుండా, తక్కువ నష్టంతో ఆపరేషన్ పూర్తి

వివరాలు 2లో..



# విద్యుత్ శాఖపై జగన్ ప్రభుత్వం రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది

- రాష్ట్ర శ్రేయస్సు పట్ల జగన్‌కు శ్రద్ధ లేదని మంత్రి గొట్టిపాటి విమర్శ
- సొంత మీడియా ద్వారా జగన్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- వైసీపీ ప్రభుత్వం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసిందని, తాము తక్కువకే కొంటున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:దేశ భద్రత విషయంలో ప్రజలందరూ ఏకతా టిపై నిలుస్తుంటే, రాష్ట్ర ప్రగతి విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ కు మాత్రం ఆసక్తి ఉండటం లేదని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో విమర్శిం చారు. జగన్ తన సొంత ప్రచార సాధనాల ద్వారా నిరాధారమైన వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అయితే ప్రజలు ఇటువంటి తప్పుడు

వివరాలు 2లో..

# దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

## పాకిస్థాన్ ఎంపీ కన్నీంటి పర్యంతం

- భారత్ దాడులతో పాక్ విలవిల... పార్లమెంట్‌లో ఎంపీ ఆవేదన
- ఆపరేషన్ సిందూర్, పాక్‌లో డ్రోన్ల కలకలంపై ఎంపీ ఆందోళన
- భారత్ నుంచి మమ్మల్ని కాపాడలంటూ పాకిస్థాన్ ఎంపీ కన్నీరు!
- మనల్ని నిందితుల్లా చూస్తున్నారని ఆవేదన



వివరాలు 2లో..

## పాక్ మిసైల్ దాడులకు ప్రయత్నించింది..

# మేం కూడా అదే రేంజులో బదులిచ్చాం

- మరోసారి మీడియా ముందుకు వచ్చిన వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ
- జమ్మూకశ్మీర్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాక్ కాల్పుల ఉద్ధృతి
- కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, రాజౌరి సెక్టార్లలో దాడులు
- పాక్ కాల్పుల్లో 3 మహిళలు, 5 చిన్నారులతో సహా 16 మంది అమాయకుల మృతి
- దాయాది చర్యలకు భారత్ బలమైన సమాధానం ఇచ్చిందన్న మహిళా సైనికాధికారులు
- పాక్ సంయమనం పాటిస్తే, ఉద్రిక్తతలు పెంచబోమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సరిహద్దు గ్రామాల ప్రజలపై కాల్పులు జరిపి 16 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్నందునే పాకిస్థాన్ పై దాడులు చేయాల్సి వచ్చిందని భారత వాయుసేన వింగ్ కమాండర్

వివరాలు 2లో..

# శ్రీసిటీకి విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం

- ఎల్‌జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్న మంత్రి
- రాబోయే 4ఏళ్లలో శ్రీసిటీకి తిరుపతి ఎయిర్‌పోర్టుతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని వెల్లడి
- ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఏపీను ఎంచుకున్న ఎల్‌జీకి లోకేశ్ ధన్యవాదాలు



పెన్ పవర్ డెస్క్: అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ ఇవాళ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.... ఎల్‌జీ యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇక్కడ అనుబంధ యూనిట్లతో పాటు ఎల్‌జీ సిటీ నిర్మించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని తెలిపారు. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే

వివరాలు 2లో..

# భారత్ దాడిలో దెబ్బతిన్న రావల్పిండి క్రికెట్ స్టేడియం

- భారత్ లోని పలు నగరాలపై దాడికి యత్నించిన పాక్
- ప్రతీకార దాడులు చేస్తున్న భారత్
- పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్ ఉండే రావల్పిండిపై డ్రోన్లతో దాడి?



పెన్ పవర్ డెస్క్:భారత్ లోని పలు నగరాలపై దాడులకు యత్నించిన పాక్ ప్రయత్నాలను భారత బలగాలు తిప్పికొట్టాయి. పాక్ మిస్సైల్ ను గాల్లోనే పేల్చివేశాయి. దీనికి సమాధానంగా భారత్... పాక్ పై డ్రోన్లతో విరుచుకుపడుతోంది. లాహెూర్ లోని కీలక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ను ధ్వంసం చేసింది. పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్ ఉండే రావల్పిండిపై కూడా డ్రోన్ దాడులు జరిగినట్టు తెలుస్తోంది. కాగా, రావల్పిండి క్రికెట్ స్టేడియం వద్ద ఓ డ్రోన్ కూలిపోయినట్టు తెలిసింది. దాంతో, అక్కడి రెస్టారెంట్ తో పాటు, స్టేడియం

వివరాలు 2లో..

## జగన్ పాలేరు కేశినేని నాని...

# ప్రజారాజ్యంలో చేరి చిరంజీవినే విమర్శించారు

- కేశినేని నానికి వెన్నుపోటు రాజకీయాలు అలవాటన్న కేశినేని చిన్ని
- టీడీపీ ద్వారా గెలిచి వైసీపీకి నాని అమ్ముడుపోయారని ఆరోపణ
- లిక్కర్ స్కామ్‌లో తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న వ్యక్తే సూత్రధారి అని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:విజయవాడ రాజకీయాలు మరోసారి వేడెక్కా యి. వైసీపీ నేత, మాజీ ఎంపీ కేశినేని నాని చేసిన ఆరోపణలపై ఆయన తమ్ముడు, ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో ప్రతిస్పం దించారు. నానికి

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# నేను మారాను.. నన్ను అర్థం చేసుకోండి ప్లీజ్

వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.

**చుట్టూ కోటరీ...**

దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పులు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదు.

**సంక్షేమ పథకాలను అమలు చేసినా...**

దీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.

**వాలంటీర్లే అసలు సమస్యా?**

మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## పాక్ మిసైల్ దాడులకు ప్రయత్నించింది..

# మేం కూడా అదే రేంజులో బదులిచ్చాం

- మొదటి పేజీ తరువాయి

వ్యోమికా సింగ్, కల్నల్ సోఫియా ఖురేషీ వెల్లడించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్, పీవోకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి విజయవంతం కాగా, ఈ సాహసోపేత ఆపరేషన్ కు ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, వాయుసేన వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ నేతృత్వం వహించారు. ఆపరేషన్ అనంతరం వారిద్దరూ మీడియా ముందుకు వచ్చి బ్రీఫింగ్ ఇచ్చారు. ఇవాళ, పాక్ పై ఆపరేషన్ సిందూర్ 2.0 అనంతరం వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషీ మరోసారి మీడియా ముందుకు వచ్చారు.
జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాకిస్థాన్ సైన్యం తన దుందుడుకు చర్యలను మరింత తీవ్రతరం చేసిందని, అకారణంగా జరుపుతున్న కాల్పుల కారణంగా ముగ్గురు మహిళలు, ఐదుగురు చిన్నారులతో సహా మొత్తం 16 మంది అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పాకిస్థాన్ దుశ్చర్యలకు భారత సైనిక దళాలు ధీటుగా ప్రతిస్పందించాయని వారు తెలిపారు."జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, ఉరి, పూంచ్, మేంధార్ మరియు రాజౌరి సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలు లేకుండానే మోర్టార్లు, భారీ శతఘ్నులతో కాల్పుల తీవ్రతను గణనీయంగా పెంచింది" అని తెలిపారు. ఈ కాల్పుల వల్ల అమాయకులైన పౌరులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
పాకిస్థాన్ సైన్యం జరుపుతున్న ఈ అకారణ కాల్పులను అడ్డుకోవడానికి, వారి మోర్టార్ మరియు శతఘ్నుల దాడులను నిలువరించడానికి భారత్ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రతిస్పందించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. "పాకిస్థాన్ నుంచి వస్తున్న కాల్పులను ఆపడానికే భారత సైన్యం చర్యలు తీసుకుంది" అని వివరించారు.
అయితే, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకూడదనే నిబద్ధతతో భారత సాయుధ దళాలు ఉన్నాయని పునరుద్ఘాటించారు. "పాకిస్థాన్ సైన్యం సంయమనం పాటిస్తూ, ఒప్పందాలను గౌరవిస్తే, మేము కూడా ఉద్రిక్తతలను పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోము" అని పేర్కొన్నారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని, అయితే దేశ సార్వభౌమత్వాన్ని, పౌరుల భద్రతను కాపాడుకోవడంలో రాజీపడే ప్రసక్తే లేదని పరోక్షంగా హెచ్చరించారు.

# కీలక నిర్ణయాలు తీసుకున్న ఏపీ కేబినెట్

- మొదటి పేజీ తరువాయి

మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది.ప్రధానంగా, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో రాష్ట్ర రాజధానిగా అమరావతి పేరును చేర్చే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఏపీ రాజధాని అమరావతి అని స్పష్టం చేస్తూ కేబినెట్ తీర్మానించింది. ఈ తీర్మానం కాపీని కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది.సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల అమలుపై సమావేశంలో విస్తృత చర్చ జరిగింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై కూడా మంత్రులు చర్చించారు.
ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ పర్యటన సందర్భంగా ప్రధాన వేదికపై సీటింగ్ ఏర్పాట్ల అంశం కూడా మంత్రివర్గ సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేసినట్లు సమాచారం. కేంద్ర మంత్రులను ఒకవైపు, రాష్ట్ర మంత్రులను మరోవైపు కూర్చోబెట్టేలా ప్రోటోకాల్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. తన పక్కన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆసీనులయ్యేలా ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని సీఎం స్పష్టం చేసినట్లు తెలిసింది.జలవనరుల
శాఖ పరిధిలో కంపెనీల చట్టం కింద జల హారతి కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని చెరువులలో పూడికతీత ద్వారా లభించే మట్టిని రైతులు తమ పొలాలకు ఉచితంగా తరలించుకునేందుకు అనుమతిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో అర్బన్ డిజైన్ ప్లానింగ్ సెల్ ఏర్పాటుకు, అలాగే పర్యాటక ప్రాజెక్టులలో ఉద్యోగ ఆధారిత ప్రోత్సాహకాలు అందించేందుకు కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

# దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి

పెన్ పవర్ డెస్క్:పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదా డి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు చోటుచేసుకుంటున్నాయి. నిన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత్, నేడు పాక్ గగనతల రక్షణ వ్యవస్థలపై విరుచుకుపడింది. లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ, గుజ్రాన్‌వాలా సహా మొత్తం 12 నగరాలపై డ్రోన్లు కలకలం రేపాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ఎంపీ ఒకరు వారి పార్లమెంటులో ఒకింత కన్నీటి పర్యంతమయ్యారు.
ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పాకిస్థాన్ పార్లమెంట్‌లో సదరు పార్లమెంట్ సభ్యుడు కన్నీటిపర్యంతమైన దృశ్యాలు సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యాయి.
సదరు ఎంపీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ, "దయచేసి భారత్ నుంచి పాకిస్థాన్‌ను కాపాడండి. మిమ్మల్ని వేడుకుంటున్నాను" అని రోదిస్తూ అభ్యర్థించారు. "ఇది మా తప్పిదమో, మా లోపమో, లేదా మరేదైనా కారణమో తెలియదు కానీ, ప్రస్తుతం మమ్మల్ని అన్నిచోట్లా నిందితుల్లా పరిగణిస్తున్నారు. మనమందరం దేవుడిని క్షమాపణ కోరాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్యుత్ శాఖపై జగన్ ప్రభుత్వం రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది

- మొదటి పేజీ తరువాయి

ప్రచారాలను విశ్వసించరని ఆయన స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పీక్ అవర్స్‌లో యూనిట్ విద్యుత్‌ను రూ. 9.38 చొప్పున కొనుగోలు చేశారని మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం అత్యవసర సమయాల్లో కూడా యూనిట్‌ను కేవలం రూ.4.60కే సమకూర్చుకుంటోందని ఆయన వివరించారు. జగన్ ప్రభుత్వం యూనిట్‌ను రూ.5.12కు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుందని, అయితే సెకీ (%ాజుజ×%) నుంచి రూ. 2.49కే కొనుగోలు చేసిందనడంలో వాస్తవం లేదని గొట్టిపాటి పేర్కొన్నారు.
"రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కుదుర్చుకున్న యాక్సిన్ రెన్యూవబుల్ ఎనర్జీ - బ్రూక్‌ఫీల్డ్ ఒప్పందం ద్వారా ప్రజలకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుంది" అని మంత్రి తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం, యాక్సిన్-బ్రూక్‌ఫీల్డ్ సంస్థ రైతుల నుంచి 1,700 ఎకరాల భూమిని లీజుకు తీసుకుంటుందని, ఎకరాకు రూ. 31 వేల చొప్పున లీజు చెల్లించేలా అంగీకారం కుదిరిందని ఆయన వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు లీజు మొత్తాన్ని 5 శాతం పెంచేలా కూడా ఒప్పందంలో పొందుపరిచారని గొట్టిపాటి వివరించారు.గత జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను రూ.1.25 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచిందని మంత్రి ఆరోపించారు. ఆ ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలు ఇప్పటికీ మోయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# శ్రీసిటీకి విమానాశ్రయంతో డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

సమష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని కొనసాగిద్దామని ఎల్‌జీ సంస్థ ప్రతినిధులతో మంత్రి అన్నారు. ఒక ప్రతిష్ఠాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్‌జీ ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోందని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.
భారత్‌లో కొరియా రాయబారి లీ సియాంగ్ హో మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైందని, ఇప్పుడు ఎల్‌జీ వస్తోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్,
భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హో, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ హోం సొల్యూషన్స్ సీఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సీఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాశ్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త్ కిశోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణ) చుక్కపల్లి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాసిపెట్టుకోండి... ఎవరినీ వదలం...

# మామూలుగా ఉండదు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతోందని, ఒకరోజు తిరుపతి లడ్డూ వివాదం, మరోరోజు సినీ నటి కేసు అంటూ ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రజల్లోకి వెళ్లే ధైర్యం టీడీపీ వారికి లేదని, ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు.
ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడంతో, పిల్లలు తమ రూ.15 వేలు, రైతులు రూ.26 వేలు, అవ్వలు రూ.48 వేలు, యువత రూ.36 వేలు ఏమయ్యాయని నిలదీస్తున్నారని, దీనికి సమాధానం చెప్పలేని దుస్థితిలో టీడీపీ ఉందని జగన్ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను చంద్రబాబు ప్రభుత్వం నాశనం చేసి, నిర్వీర్యం చేసిందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## ఇది ఊహకందనిది

పెన్ పవర్ డెస్క్:భారత రక్షణ దళాలు నిర్వహించి న 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ నిర్వహించిన తీరు, దాని కచ్చితత్వం ఊహకందనిదని, ఇది అత్యంత ప్రశంసనీయమైన విజయమని ఆయన కొనియాడారు. మన సైన్యం చూపిన ధైర్యసాహసాలకు వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు.'ఆపరేషన్ సిందూర్' గురించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్ అత్యంత కచ్చితత్వంతో నిర్వహించబడింది, ఇది ఊహకు కూడా అందని విషయం, చాలా ప్రశంసించదగినది" అని పేర్కొన్నారు. ఈ కీలకమైన ఆపరేషన్‌లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, ఈ చర్యలో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు మంత్రి తెలిపారు.ఈ ఆపరేషన్ యొక్క విశిష్టతను వివరిస్తూ, ఏ ఒక్క అమాయకుడికీ ఎలాంటి హాని కలగకుండా, అత్యంత కనిష్ట స్థాయిలో అనుబంధ నష్టంతో దీనిని పూర్తి చేయడం జరిగిందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇటువంటి సంక్లిష్టమైన ఆపరేషన్లను అతి తక్కువ నష్టంతో పూర్తి చేయడం భారత దళాల సామర్థ్యానికి, వ్యూహాత్మక నైపుణ్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. భద్రతా దళాల అంకితభావం, సాహసోపేతమైన చర్యల వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు.

## ములుగులో మందుపాతర పేలుడు.. ముగ్గురు పోలీసుల మృతి!

- మొదటి పేజీ తరువాయి

చోటు చేసుకుంది. నిషేధిత మావో యిస్టు పార్టీ కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులు ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలిందని సమాచారం. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టల్లో నిన్న భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీస్థాయిలో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ భారీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో, మావోయిస్టుల కదలికలు పెరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు, సరిహద్దు ప్రాంతాలతో పాటు ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. వెంకటాపురం పరిసర అటవీ ప్రాంతంలో చేపట్టిన ఈ కూంబింగ్ ఆపరేషన్ సందర్భంగానే ఈ మందుపాతర పేలుడు సంభవించింది.

## జగన్ పాలేరు కేశినేని నాని... ప్రజారాజ్యంలో చేరి చిరంజీవినే విమర్శించారు

- మొదటి పేజీ తరువాయి

వెన్నుపోటు రాజకీయాలు అలవాటుగా మారాయని, ఆయన టీడీపీ ద్వారా గెలిచి వైసీపీకి అమ్ముడుపోయారని చిన్ని ధ్వజమెత్తారు. జగన్ వద్ద నాని పాలేరుగా చేరారని విమర్శించారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో చేరి చిరంజీవినే విమర్శించిన విషయాన్ని గుర్తుచేశారు.ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ హయాంలో రూ. 3,200 కోట్ల విలువైన లిక్కర్ స్కామ్ జరిగిందని, దీని వెనుక తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న వ్యక్తే సూత్రధారి అని కేశినేని చిన్ని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో, రాజ్ కసిరెడ్డితో పాటు మరో ముగ్గురికి మాత్రమే ప్యాలెస్‌లోకి ప్రవేశం ఉందని తెలిపారు. ఈ ఆరోపణలపై తాను సీబీఐ విచారణకు సిద్ధమని, జగన్ కూడా సిద్ధమా? అని చిన్ని సవాల్ విసిరారు. లిక్కర్ స్కామ్‌ను పక్కదారి పట్టించేందుకే నాని తనపై నీచమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.రాజ్ కసిరెడ్డితో తాను వ్యాపార లావాదేవీలు జరిపిన మాట వాస్తవమేనని అంగీకరించిన చిన్ని... కసిరెడ్డికి జగన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయని తెలిసిన తర్వాత ఆయనకు తాను దూరంగా ఉన్నానని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో లిక్కర్, ఇసుక మాఫియాపై నాని ఎందుకు ఒక్కసారైనా ప్రశ్నించలేదని నిలదీశారు. తాను నికార్సైన తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధినని, బురద రాజకీయాల జోలికి వెళ్లనని కేశినేని చిన్ని పేర్కొన్నారు. జగన్ కార్యాలయాల్లోనే లిక్కర్ స్కామ్ లావాదేవీలు జరిగాయని, దీనిపై సీబీఐకి ఫిర్యాదు చేశానని, 24 గంటల్లో జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు.

## భారత్ దాడిలో దెబ్బతిన్న రావల్పిండి క్రికెట్ స్టేడియం

- మొదటి పేజీ తరువాయి

కొంత మేర దెబ్బతిన్నట్టు సమాచారం. ఈ దాడిలో ఇద్దరు గాయపడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలించారు. రావల్పిండిలో ఈ రాత్రి పీఎస్ఎల్ క్రికెట్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ నిర్వహణపై అనుమాన మేఘాలు అలముకున్నాయి. భారత్ తో ఉద్రిక్తతల నేపథ్యంలో పీఎస్ఎల్ లోని మిగతా మ్యాచ్ లను పాక్ క్రికెట్ బోర్డు దుబాయ్ కి మార్చాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## శ్యామలాంబ ఉత్సవంలో..
## శిథిలావస్థ భవనాలపై యాత్రికులు ఎక్కకుండా చూడాలి..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 8 :** సాలూరు శ్యామలంబ జాతరలో శిథిలావస్థ భవనాలపై యాత్రికులు ఎక్కకుండా చూడాలని ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ ఎస్.ఎస్ . శోబిక అధికారులను ఆదేశించారు. శ్యామలాంబ ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం సంబంధిత అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ టెలికాన్ఫరెన్స్లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవం మే 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు. 15 సంవత్సరాల తర్వాత ఈ ఉత్సవాన్ని జరుపుతున్నారని, ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. సిరిమాను ఉత్సవం లో శిథిలావస్థ భవనాలపైన ప్రజలు ఎక్కి అవకాశాలు ఉంటాయని అటువంటి భవనాలను గుర్తించి వాటి పైకి ఎక్కడాన్ని నిషేదించాలని ఆమె అన్నారు. మూడు రోజుల పాటు తాగునీరు, విద్యుత్ సరఫరా నిరంతరంగా జరుపుటకు, పూర్తి స్థాయి పారిశుధ్యం నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. పరిస్థితిని పర్యవేక్షించడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పండుగకు సుమారు 10 లక్షల మంది యాత్రికులు వస్తారని అంచనా ఉందని అన్నారు. సిరిమాను ఉత్సవానికి గుర్తించిన మార్గంలో ఎక్కడా గతుకులు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సిరిమాను రథం చుట్టూ సరైన రక్షణకు సిబ్బంది ఉండాలని, మద్యం సేవించిన వారు దగ్గరకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఆరు వైపుల నుండి పట్టణంలోకి ప్రవేశించే వాహనాల పార్కింగ్ కోసం ఐదు ప్రదేశాలను గుర్తించడం జరిగిందని వాటి వద్ద విద్యుత్ కాంతుల ఏర్పాటు, చదును చేయడం జరగాలని అన్నారు. బస్సులు ఆర్ టి సి కాంప్లెక్స్ వరకు కొన్ని రూట్ల నుండి వస్తాయని, మక్కువ తదితర రూట్లలో వచ్చే బస్సులు, వాహనాలు పట్టణంలోకి వచ్చే అవకాశాలు లేవని చెప్పారు. వాటిని పార్కింగ్ స్థలాల్లో ఆపడం జరుగుతుందని, అచ్చట నుండి ఆటో లలో పట్టణంలోకి రావలసి ఉంటుందన్నారు. ఆటోలు అధిక ఛార్జీలు వసూలు చేయరాదని ఆమె స్పష్టం చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాగునీటిని రెండు పూటలా సరఫరాకు చర్యలు చేపడుతున్నామని, రెండు ట్యాంకర్ల ద్వారా నిత్యము సరఫరా చేయుటకు కూడా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు ఆయన చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు 119 మంది సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, మరో 80 మంది సిబ్బంది అవసరమని తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు ఆరు రూట్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుత మూడు ట్రాక్టర్లు ఉన్నాయని, మరో ఐదు ట్రాక్టర్లు అవసరమని చెప్పారు. 50 మొబైల్ మరుగుదొడ్లను 16 ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఆర్ టి సి 10 రూట్లలో 148 బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేసినట్లు ఆర్ టి సి అధికారులు తెలిపారు.

పట్టణంలో గుర్తించిన 14 ప్రదేశాల్లో వైద్య శిబిరాలను వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేస్తోంది. అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి మూడు 108 వాహనాలను, 5 ఫీడర్ అంబులెన్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డి శివ కుమార్ తెలిపారు.

మద్యం నియంత్రణకు 5 చెక్పోస్టులను ఏర్పాటు చేశామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. ఒక రిజర్వ్ పార్టీ మరో ఫ్లయింగ్ టీమ్ న ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్తు సంబంధిత విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు దాదాపు పూర్తి చేశామని విద్యుత్ శాఖ కార్యనిర్వాక ఇంజనీరు వేణుగోపాల్ నాయుడు తెలిపారు.

ఇటలీ కాన్ఫరెన్స్లో ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ డా పి ధర్మచంద్రా రెడ్డి, డిఎస్పీ ఎం రామబాబు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి కొండలరావు, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ కె శ్రీనుబాబు తదితర అధికారులు హాజరయ్యారు.

## అరబీరులో ఈదురుగాలులతో ధ్వంసమైన కిరాణా షాపు రేకులు





**ఘటన జరిగిన సమయంలో మనుషులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం.**

**సుమారు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 08.** భారీ గాలి వాన బీభత్సానికి కిరాణా షాప్ లో ఉన్న రేకులన్నీ ఎగిరి ధ్వంసమై, సుమారు రెండు లక్షల రూపాయల భారీ నష్టం వాటిల్లిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. మాకవరం పంచాయతీ, అరబీరు గ్రామంలో గురువారం మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ ఈదురుగాలుల బీభత్సానికి అరబీరు చందు, అరబీరు నాగేశ్వరరావు అనువారి నాలుగు కిరాణా షాపుల రేకులు గాలికి ఎగిరి పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీంతో భారీ నష్టం వాటిల్లింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబ పోషణ నిమిత్తం కిరాణా షాపులు నిర్మించుకుని వ్యాపారం చేసుకొనుటకు ఎంతో ఆశలు పెట్టుకున్నామని, తీవ్రమైన గాలి బీభత్సంతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం వల్ల నాలుగు షాపుల్లో ఉన్న రేకులన్నీ గాలికి ఎగిరి పూర్తిగా ధ్వంసం అయ్యాయని అన్నారు. ఈ బీభత్సానికి సుమారుగా రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని, షాపులో ఉన్న 40 సిమెంట్ బస్తాలు, ధాన్యం, బియ్యం, టీవీ, బట్టలు తదితర నిత్యవసర సరుకులు, ఇంటిసామాగ్రి పూర్తిగా తడిచి ముద్ద అయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో షాపులా వద్ద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని వారు తెలిపారు. ఎంతో కాయ కష్టం చేసి కట్టుకున్న నాలుగు కిరాణా షాపులోను రేకులన్నీ ఒక్కసారిగా ధ్వంసమై భారీగా నష్టపోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పర్యాటక ప్రాంతం అభివృద్ధికి సహకరించాలి



**గిరిజన సమస్యలపై పాత్రికేయులు సమిష్టిగా వ్యవహరించాలి.**

**ఎమ్మెల్యే మత్స్యలింగం, ఏపీఎస్ ఆర్టిసి చైర్మన్ దొన్నుదొర.**



**అరకులోయ పెన్ పవర్ 8:** ఏపిడబ్ల్యూజెఎఫ్ అరకులోయ పాత్రికేయు సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా స్థానిక నాయకులను కలిశారు. ఏపీడబ్ల్యూజెఎఫ్ నూతనంగా ఎన్నికైన అరకులోయ మండల కమిటీ సభ్యులు గురువారం స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎపిఎస్ఆర్టిసి విజయనగరం రీజినల్ బోర్డు చైర్మన్ సియ్యరి దొన్ను దొర ను వారి కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సత్కరించారు. స్థానిక శాసనసభ్యులు, మాట్లాడుతూ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,గిరిజనుల సమస్యలపై,గిరిజన హక్కులు,చట్టాలపై పాత్రికేయుల కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. ఎపిఎస్ఆర్టిసి విజయనగరం రీజినల్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున సమస్యలపై పాత్రికేయులు పత్రికలలో ప్రచురించిన వెంటనే ప్రభుత్వం స్పందిస్తుందన్నారు. పాత్రికేయుల సంక్షేమం రక్షణకై ప్రభుత్వం సమాలోచన చేస్తుందని వారు తెలిపారు. గిరిజన సమస్యలపై ప్రచురించేందుకు స్థానిక పాత్రికేయులు ప్రధాన పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి రహీమ్, మండల అధ్యక్షుడు బి త్రినాథ్, సహాయ కార్యదర్శి రామునాయుడు,భీమన్న,సింహాద్రి, సింహాచలం,రాంప్రసాద్,రాంబాబు,నీలకంఠం,ప్రజాశక్తి విలేకరి రామన్న తదితరులు పాల్గొన్నారు.

## వనభసింగిలో రోడ్డు ప్రక్కన కూలిపోయే స్థితిలో భారీ వృక్షం

**సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించాలి.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 08.** మండలంలో గల వనభసింగి పంచాయతీ, లుంగాపుట్టు గ్రామ సమీపంలో ప్రధాన రహదారికి పక్కన భారీ వృక్షం కూలిపోయే స్థితిలో ప్రమాద కరంగా మారడంతో ఆ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా భారీ వృక్షానికి మొదలు పచ్చిగా ఉన్నప్పటికీ మధ్య భాగం నుంచి పైవరకు పూర్తిగా ఎండిపోయి దర్శనమిస్తుంది. ఎప్పుడు ప్రధాన రహదారిపై కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వాహనం రాకపోకల సమయంలో చెట్టు కూలితే పెను ప్రమాదం సంభవించి ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉందని ఆ ప్రాంత వాసులు, వాహనచోదకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత మండల, పంచాయతీ అధికారులు స్పందించి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భారీ వృక్షాన్ని తొలగించాలని, ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని ఆ ప్రాంత ప్రజలతో పాటు, పలువురు వాహన చోధకులు అధికారులను కోరుతున్నారు.

## జీవో నెంబర్3 తీసి వేసేలా చేసింది కేంద్ర ప్రభుత్వం

**వైఎస్ఆర్సిపి గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్**



**చింతపల్లి పెన్ పవర్ మే 8 :** అన్నీ తెలిసి అత్తకు మేనల్లుడు ఏమవుతాడు అనే సామెత గా టిడిపి ప్రభుత్వ విధానం ప్రజలకు సమాధానం చెప్పలేక గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జీరో నెంబర్ 3 ని మేమే చంపేశాం అని మాట్లాడుతున్నారు వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ మాట్లాడుతూ మా ప్రభుత్వం 2019లో వచ్చిందండి 2022 వరకు జీరో నెంబర్ 3 అమలులో ఉంది ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల కుటిల రాజకీయాల వల్ల మనకున్న జీరో నెంబర్3 ని కూడా కేంద్ర ప్రభుత్వమే తీసేసి ఎలా చేసింది అవన్నీ మీకు తెలుసు మేం గట్టిగా అడుగుదాము అంటే కేంద్ర ప్రభుత్వానికి అప్పట్లో మేము బయట నుండి మద్దతు ఇచ్చాం అందుకే ఎన్ని విధాలుగా ప్రయత్నం చేసిన చట్టాల్లో లొసుగులు వారి యొక్క పవర్ చూపించి కేంద్ర ప్రభుత్వం మన గిరిజన జాతికి తీవ్రంగా అన్యాయం చేసింది ఇప్పుడు మీరు కూటమి ప్రభుత్వం స్వ లాభం కోసం ఆలోచించకుండా మీరు మోడీ గారితో గట్టిగా వాగులాడండి చంద్రబాబు నాయుడు మీద ఒత్తిడి తీసుకురండి. మీరు సనాతన ధర్మం సనాతన ధర్మం అంటూ కులాలకి మతాలకి రెచ్చగొడుతున్నారు ఇక గిరిజన జాతకం ఏం చేస్తారు గిరిజన శాఖ మంత్రి ప్రజల్ని మధ్య పెడదాం అనుకుంటే అందరికీ రాజకీయాలు తెలుసు మీ గారడీ మాటలు తెలుసు దయచేసి వేరే మార్గం చూపించండి గిరిజనులు గా మీకు చెప్తున్నాను మా ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాల్లో పరిపూర్ణంగా గిరిజనులకు వచ్చే కోట గిరిజనులకు వచ్చింది సచివాలయం ఉద్యోగాలు ఇతరాత్ర ఏజెన్సీలో ఇచ్చిన టెంపరరీ పోస్టులతో సహా గిరిజనులకి ఇవ్వడం జరిగింది మీరు ఏ చర్చ కైనా సిద్ధమా దయచేసి ప్రత్యణ మార్గాలు చూపించండి మీరు ఏజెన్సీ వాసులను ఆదుకోండి

## జీవో నెంబర్3 తీసి వేసేలా కృష్ణాపురం అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం కార్యక్రమం



**బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం**

**చింతపల్లి పెన్ పవర్ మే 8–** పెద్ద బరుడ పంచాయితీ పరిధిలో ఉన్న కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రాలో పిల్లలకు. కిషోరి వికాస వేసవి సెలవులు కార్యక్రమం ఏ సి డి పి ఓ రామలక్ష్మి నిర్వహించారు కిషోర్ బాలికలుతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కిషోర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ కిషోర్వికాసంబా లికలతోసమావేశాలునిర్వహిస్తున్నట్లు ఈ సమావేశంలో కిషోర్ బాలికలకు ఎటువంటి ఆరోగ్యసమస్యలు ఉన్న స్థానిక ఏఎన్ఎం తో నిర్భయంగా చెప్పి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని రుతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సైబర్ నేరాలకు మోసపోవద్దనివిద్యప్రాధాన్యత అలాగే కిషోర్ బాలికలు ఎక్కువగా నీళ్లు తాగాలి బాల్యవివాహాలుచేసుకోకూడదని మీ స్నేహితులు ఎవరైనా బాల్యవివాహాలు చేసుకున్న వారిపైచర్యలుతీ సుకుంటారని బాల్యవివాహాలు చేసుకున్నందువలన ఎన్నో అనర్థాలకు గురవుతారని కిషోర్ బాలికలు పోషక ఆహారాలు కలిగినటువంటి ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు విజయ్ కుమారి, గౌరీ,గౌహరు న్ని,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో వర్తకులు ముందుండాలి:-ఎమ్మెల్యే పల్లా



**గాజువాక: పెన్ పవర్,మే 08**:సామాజిక దృక్పథంతో ప్రజా సేవలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.కొత్త గాజువాక మార్కెట్ వద్ద హెూల్ సేల్ ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అసోసియేషన్ అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకుని అనేక సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.వర్తకులు సామాజిక సేవలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు.కొత్త గాజువాక మార్కెట్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,పల్లా శ్రీనివాస్,నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,విల్లూరి శ్రీనివాస్,మద్దాల రామారావు,జయంతి సత్యనారాయణ,కె తాతబాబు,ఎస్వీఎస్ సోమేశ్,డి శ్రీనివాస్,సీపీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రేపు తెలుగుదేశం పార్టీ శ్రేణుల అత్యవసర సమావేశం



**అనంతగిరి పెన్ పవర్ మే 8.** శుక్రవారం వారం ఉదయం 11 గంటలకు అరకులోయలో టీటీడీ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అరకు పార్లమెంట్ సభ్యుడు విజయనగరం ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర ప్రకటన ద్వారా తెలిపారు. ప్రకటనలో ఆయన తెలిపిన వివరాలు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల ఎన్నిక నేపథ్యంలో ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని,. మండల కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో చర్చించనున్న ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ హర్ష వర్ధన్ మరియు శాప్ చైర్మన్ రవి నాయుడు ముఖ్య అతిథలుగా హాజరుకానున్నారని, ఈ అత్యవసర సమావేశానికి తెలుగుదేశం పార్టీ అనంతగిరి, అరకు, డుంబ్రిగూడ, హుక్కుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు ఆరు మండలాల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పని సరిగా పాల్గొనవలసిందిగా. ఆయన కోరారు.

## నర్సీపట్నం జనసేన పార్టీలో భారీగా చేరికలు



**నర్సీపట్నం, పెన్ పవర్ (మే 08) :**జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో గురువారం పెందుర్తి కార్యాలయంలో నర్సీపట్నం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నర్సీపట్నం మండల వైస్ ఎంపీపీ ఇన్నం రత్నం, ఇన్నం రమణ, నర్సీపట్నం వైసీపీ సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, నాతవరం మండలం వైసీపీ మాజీ యూత్ అధ్యక్షులు పోలుపర్తి శ్రీనివాస్, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పసుపులేటి అప్పలనాయుడు బొగ్గు మోహన్, దుర్గా ప్రసాద్, అడ్డూరి రామారావు, దేవర సత్యనారాయణమూర్తి, మామిడి నాగమల్లేశ్వరి తదితరులు నర్సీపట్నం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో పంచకర్ల రమేష్ బాబును కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారు అంకితభావంతో పని చేయాలన్నారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచడ హరినాథ్ అల్లాడ సురేష్, గొలగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోన నారాయణరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దూరమైన బంధం... చేరువైన కుటుంబం





ప్రేమ బంధాల పరవశంలో ఆనందోత్సవం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 8:**'మన' అనే పదంలో ఏదో తెలియని తియ్యని అనుభూతి దాగి ఉంటుంది. మన పేరు, మన రూపు మన ఇంటిపేరు వీటిలో ఏదో ఒకటి మనకు తారసపడినప్పుడు వాటిని మనకు తెలియకుండానే అభిమానిస్తాం, అక్కున చేర్చుకుంటాం. అది సహజం. అలాంటి ఒకే ఇంటిపేరు ఉన్న రక్త సంబంధికులు బంధం దూరమై మళ్ళీ కలవడం కుటుంబ బంధాలకు అద్దం పట్టింది. అలాంటి కుటుంబం పై ప్రత్యేక కథనం.

ఇంటి పేరు సురకత్తి.ఊర్లో, పరిసర గ్రామాల్లో ఆ ఇంటి పేరుతో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉన్నాయి. ఆ కుటుంబానికి చెందిన అదే ఇంటి పేరుతో ఉన్న మరి కొన్ని కుటుంబాలు ఇన్నాళ్ళు వాళ్లకు తెలియకుండా ఒకే జిల్లాలోనే ఉన్నారన్న సంగతి ఒకరికొకరికి తెలియదు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం ఉప్ప, పూసలగరువు, గూడ, అడ్డుమండ గ్రామాల్లో ఉన్న సురకత్తి కుటుంబీకులు గూడెంకొత్తవీధి, జర్రెల, లంబసింగి, చింతపల్లి, బౌడ, కొత్తగూడెం ఉన్న సురకత్తి కుటుంబీకులది ఒకే రక్త సంబంధం. వందేళ్ల కిందట జీవనోపాధి కోసం చెల్లాచెదురైన ఆయా కుటుంబీకుల పూర్వీకులు అప్పట్లో సాంకేతిక, సమాచార వ్యవస్థ, రవాణా వ్యవస్థ లేకపోవడం, అక్షర జ్ఞానం లేక ఉత్తరాలు రాసుకునే తెలివితేటలు లేక ఒకే రక్త సంబంధం అయినా కలవలేక, కలపలేకపోయారు.
ఆ తరంలోని పెద్దవాళ్ళు అంతా చనిపోవడంతో ఆయా కుటుంబాల మధ్య దూరం మరింత పెరిగింది.బంధాలు దూరమైనా ఎవరో ఒకరి రూపంలో దగ్గరవుతాయి కదా.
అదే బంధం బలం. దూరంగా ఉన్న ఆ కుటుంబాలు కలిసేందుకు ఉప్ప గ్రామంలో సురకత్తి ప్రభాకర్ గట్టి ప్రయత్నమే చేశారు. వాళ్ళ పెద్దలు గూడెం, జర్రెల, లంబసింగి, బౌడ చింతపల్లి, ప్రాంతాల్లో మన రక్త సంబంధికులైన సురకత్తి వారు ఉన్నారని చెప్పేవారట. వారందరినీ కలవాలని ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నా సఫలం కాలేదు. ఎలాగోలా గూడెంకొత్తవిధిలో సురకత్తి కుటుంబానికి చెందిన రామ్ లక్ష్మణ్ లు ఉన్నారని తెలుసుకుని వారి దగ్గరకు వచ్చి మనమంతా ఒకటే కుటుంబం అందరం కలుద్దామని చెప్పి అందుకు వేదిక కూడా ఆయనే ఏర్పాటు చేశారు.పూసలగురువు లోని మరో సురకత్తి కుటుంబ సభ్యుడు మధుబాబు వాళ్ళ పాప ఓణీ అలంకరణ ఫంక్షన్ కి ఈ ప్రాంతంలో ఉన్న మన సురకత్తి కుటుంబ సభ్యులు అందరూ రావాలని ఆహ్వానాన్ని అందించారు. కుటుంబ బంధాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే రామ్ లక్ష్మణ్ లు ఆనందానికి హద్దులు లేవు. ఇన్నాళ్ళు దూరమైన బంధం దగ్గరవుతుందన్న ఆనందం వారిని సంతోషాల శిఖరాలకు చేర్చింది. వారి పరిసరాల్లో ఉన్న మా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అక్కడికి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు.2025 మే 4 ఆదివారం.సురకత్తి కుటుంబీకులు ఆహ్వానించిన పూసలగరువు గ్రామానికి వెళ్లేందుకు ఈ ప్రాంతంలో ఉన్న కుటుంబ సభ్యులు పయనమయ్యారు.ఉదయం నుంచి ఒకటే వాన. కనీసం నిమిషం కూడా తెరిపివ్వడం లేదు. ఇన్నాళ్ళు దూరమైన వారిని కలిసేందుకు వెళ్ళాలన్న వారి కుతూహలం ముందు వర్షం చిన్నబోయింది.మూడు కార్లు తో దాదాపు ఇరవై మందితో బయలుదేరిన వారి పయనం ముందుకు సాగింది. మధ్యాహ్నం పూసలగరువు గ్రామం చేరుకున్నారు. అక్కడికి వెళ్లగానే మా కోసం ఎదురు చూస్తున్న వారి కుటుంబ సభ్యులు ప్రభాకర్, రాంబాబు, నాని ఎదురుగా వచ్చి స్వాగతం పలికారు. అక్కడ ఉన్న సోదరులు, చెల్లెలు, మరదళ్లు, వదినలు, అమ్మలు, అత్తయ్య, బాబాయ్ లను ఇలా అందరినీ పరిచయం చేశారు. వీరూ అందరినీ పరిచయం చేసుకున్నారు. ఫంక్షన్ జరుపుకుంటున్న మధుబాబు, కళావతిల అమ్మాయి లిఖిత ను ఆశీర్వదించారు. ఇక భోజనాలు వారి దగ్గరికే వచ్చాయి. ప్రేమతో, ఆప్యాయతతో వారి వెన్నంటే ఉండి కొసరి కొసరి వడ్డింపులు చేసి ఉక్కిరిబిక్కిరి చేశారు. భోజనం పూర్తయిన తర్వాత థింసా నృత్యం చేస్తున్న చోటికి తీసుకు వెళ్లి కుర్చీలు వేసి కూర్చోబెట్టి ఆ ఊరి వారందరికీ మా వారు అని గొప్పగా చెప్పడంతో వారిలో సంతోషం కలిగించింది. ఇన్నాళ్ళు దూరంగా ఉన్న ఆ కుటుంబం ఒక్కటవడం చూసి వర్షానికి కన్నుకుట్టిందేమో ఏమో అప్పటివరకు కురిసి అకస్మాత్తుగా ఆగిపోయింది. దింసా నృత్యం చేసి ఆనంద పరవశంలో మునిగిపోయారు. అలా సాయంత్రం అయిపోయింది. వెళ్ళిన వారు తిరుగు పయనం చెయ్యాలి. అక్కడ వారు చూపిన కల్మషం లేని ప్రేమ, ఆప్యాయత వారిని కదలనీయడం లేదు. అయిష్టంగానే రోడ్డుపైకి వచ్చారు . అక్కడి వారంతా వెలుతున్న వారి వెనకే వచ్చి ఏదో కోల్పోతున్న బాధతో సాగనంపారు. ఉన్న బంధాలకు దూరమవుతున్న ఈరోజుల్లో దూరంగా ఉన్న బంధాలను కలుపుకుని నిస్వార్థమైన ప్రేమను పంచుకున్న ఈ కుటుంబం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# మలేరియా నియంత్రణపై సమీక్ష

- మర్రిపాడు పిహెచ్సీ,గర్భిణీ వసతి గృహం తనిఖీ ..
- డిఎం%డ%హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు



**కురుపాం / సీతంపేట, పెన్ పవర్, మే -8:** మలేరియా ప్రభావిత గ్రామాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. వైద్యాధికారులు,ఆరోగ్య పర్యవేక్షకులకు సీతంపేట ఐటిడిఏ సమావేశ భవనంలో మలేరియా,ఇతర ఆరోగ్య కార్యక్రమాలపై గురువారం సమీక్ష జరిపారు.సమావశంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ మలేరియా ప్రభావిత గ్రామాల్లో అధికారులు,సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి అక్కడే మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.జ్వరాలు సకాలంలో గుర్తించడంలో జాప్యం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.మలేరియా మందుల లభ్యతపై ఆరా తీసి అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని డిఎంఓ ను ఆదేశించారు.దోమల నివారణ చర్యలకు చేపడుతున్న ఐఆర్ఎస్ పూర్తిస్థాయిలో జరిగేలా దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు.
గర్భిణీ వసతి గృహం(వైటిసి) సందర్శించి అక్కడ అందుతున్న సేవలపై పరిశీలించారు.ఎంసిపి కార్డులో గర్భిణీ ఆరోగ్య వివరాలు పరిశీలించారు.ఏఏ ప్రాంతాల నుండి అడ్మిట్ అయ్యారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మర్రిపాడు పిహెచ్సీ లో అందుతున్న సేవలపై సిబ్బందిని ఆరా తీసి రికార్డులు పరిశీలించారు.వైద్య తనిఖీల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలతో మాట్లాడి ఆరోగ్య స్తితి తెలుసుకున్నారు. హైరిస్క్ గర్భిణీల ఆరోగ్య%శీ%పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిహెచ్సీలో ఓఆర్ఎస్, మందులు లభ్యత పరిశీలించారు.మలేరియా,డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు,మందులు అందుబాటులో ఉండాలన్నారు.అడ్డుబంగి గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్యాధికారులు,వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రాల్లో,క్షేత్ర స్థాయి స్థాయి సిబ్బంది అందుబాటులో ఉంటూ ముఖ ఆధారిత హాజరు(ఎఫ్ఆర్ఎస్) తప్పనిసరిగా సమయానికి వేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా కె.విజయపార్వతి,డిఎంఓ వై. మణి,వైద్యాధికారులు డా సోయల్, డా సత్యవేణి, డా శివశంకర్, సబ్ యూనిట్ అధికారులు,హెల్త్ సూపర్వైజర్స్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి.





**కురుపాం, పెన్ పవర్, మే -08,** మండలం లో గల మొండెంఖల్, నీలకంఠాపురం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి గురువారం తనిఖీ చేసారు.
హాస్పిటల్ లో డెలివరీలో ఎన్ని అవుతున్నాయి, ఎన్ సి డి, సిడి సర్వేలు ఎలా జరుగుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు, హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లతో నేరుగా మాట్లాడి వాళ్లకి అందుతున్న సేవలు గురించి ఆడిగి వాళ్ళు చెప్పిన సమాధానం విని సంతోషం వ్యక్తం చేశారు.
అనంతరం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలంబారిడి గ్రామంలో నిర్వహిస్తున్న స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.
.దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ గ్రామాల్లో పూర్తి స్థాయిలో జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.స్ప్రేయింగ్ జరగబోయే గ్రామాలను సబ్ యూనిట్ అధికారులు ముందస్తుగా తెలియజేసి కచ్చితంగా నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును గమనించారు .స్ప్రే చేసిన ఇళ్లకు మార్కింగ్(ఎండార్స్మెంట్) పక్కాగా ఉండాలన్నారు.
స్ప్రే చేస్తున్న సిబ్బంది మాస్క్,కళ్లజోళ్ళు,చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు. ఐఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రజ్ఞ, అమరసింహారెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.



**గుమ్మలక్ష్మీపురం మే 8 పెన్ పవర్.** ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి.

మహిళలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి ద్వారా కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి. అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని వై.టి.సి (యూత్ ట్రైనింగ్ సెంటర్) లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందగలిగితే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్క దిద్దుకోవచ్చని ఆమె అన్నారు. ఈ దిశగా మీకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందనని.మీరంతా ఈ శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు.పాడి సుదర్శన్ రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త.కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసి చైర్ పర్సన్.కద్రక కళావతి, ఎంపీడీవో. సాల్మన్ రాజ్, మరియు కూటమి నాయకులు.నందివాడ కృష్ణ బాబు, వెంపటాపు భారతి, తాడంగి రామారావు, అడ్డాకుల నరేష్, నిమ్మక సింహాచలం, అప్పలస్వామి, రాజేష్, చిన్న, సుబ్బలక్ష్మి, శిక్షణ కేంద్ర నిర్వాహకులు రాజేష్, వై టి సి సిబ్బంది, సచివాలయ సిబ్బంది,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీల వసతి గృహాన్ని సందర్శించిన. ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.





**గుమ్మలక్ష్మీపురం. మే 8.పెన్ పవర్** :మండల కేంద్రంలో గల వై.టి.సి భవనంలో ఉన్న గర్భిణీల వసతి గృహాన్ని గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సందర్శించారు. అక్కడ ఉన్న గర్భిణీలతో మాట్లాడుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు నడవాలని, పౌష్టికాహారం సక్రమంగా అంతుందా లేదని ఆమె ఆరా తీశారు.అలాగే పౌష్టికాహారం సరైన సమయానికి తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆరోగ్యం తనిఖీలు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు. కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ కు ముందే సాగునీటి కాలువలు క్లీన్ చేయాలి...!

- వర్షాలు రాకముందే జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలి
- నిర్లక్ష్యానికి గురైన సాగునీటి కాలువలు..
- ఖరీఫ్ లో ఆఖరు ఎకరానికి మీరు అందాలి
- నైరుతికి ముందే కాలువల్లో గండ్లు పూడ్చాలి..
- వేసవిలోనే షట్టర్లకు మరమ్మతులు చేపట్టాలి
- జంఝావతి కాలువను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్, మే -08:** ఖరీఫ్ కి ముందే సాగునీటి కాలువలు క్లీన్ చేయాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మండలం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు పార్వతీపురం పట్టణ సమీపంలోని కొత్తవలస- గోపాలపురం గ్రామాల మధ్య ఉన్న జంఝావతి కాలువను పరిశీలించారు. కాలువ మొత్తం పూడికలతో నిండిపోయి, పిచ్చి మొక్కలు, తుప్పలు, డొంకలు, గుర్రపు డెక్కలు తదితర వాటితో కాలు కనిపించే పరిస్థితి లేకపోవటం చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. పరిస్థితి చూస్తే గత కొన్ని ఏళ్లుగా కాలువ క్లీన్ చేసే పరిస్థితి లేనట్లుందన్నారు. పూర్తిగా జంగిల్ తో నిండిపోయిన కాలువలో నీరు ఎలా ప్రవహిస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికే కాలువను క్లీన్ చేసే పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, సంబంధిత శాఖ చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ప్రతి ఏటా రైతులు కాలు నీరు పొలాలకు అందటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా చివారు పొలాలకు నీరు అందుకు పోవటానికి కాలువల్లో పూడిక తీత పనులు, జంగిల్ క్లియరెన్స్ చేపట్టక పోవటమే అన్నారు. ఈ నెలాఖరుకు నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్షాలు ప్రారంభమైతే కాలువల్లో పూడిక తీత పనులు ఏ విధంగా చేపడతారన్నారు. జంఝావతి కాలువతోపాటు తోటపల్లి కుడి, ఎడమ ( బ్రిటిష్ కట్టడాలు ) కాలువలు, వెంగళరాయ కాలువలు ( సీతానగరం మండలంలో ), పెదంకలాం అక్విడేట్ కాలువలు, రావాడ గెడ్డ కాలువలు తదితర కాలువల్లో పూడుకు తీత పనులు, జంగిల్ క్లియరెన్స్ పనులు, కాలువల్లో గండ్లు పూడ్చే పనులు, షట్టర్లు ఏర్పాటు, మరమ్మత్తులు చేపట్టే పనులు తక్షణమే చేపట్టాలన్నారు. వేసవిలోనే నైరుతి రుతుపవనాలు రాకముందే అవసరమైన పనులు చేపట్టి సాగునీటి కాలువల్లో నీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా జోరుగా ప్రవహించి ఆఖరి పొలానికి కూడా నీరు అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## గ్రామాల్లో మంచి నీటి కొరత లేకుండా చూడాలి.పంచాయతీ సెక్రటరీలకు ఎంపిడిఓ ఆదేశాలు.



**వంగర పెన్ పవర్ మే 8:** మండలంలోగ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వంగర మండల నూతన ఎంపిడిఓ గాబాధ్యతలు చేపట్టిన ఎస్ రఘునా దాచారిపంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.గురువారం ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన ఆయన మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శి లతోమండల పరిషత్ సమా సమావేశ మందిరం లో సమావేశాన్నినిర్వహించారు.ఈ స దర్భంగా నసమావేశంలోఆయన ముఖ్యంగా మాట్లాడుతూ మండువేసవిలో ఏ గ్రామంలో కూడా మంచి నీటి సమస్య లేకుండా చూడాలనీ ఆయనసూచించారు.మంచినీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలుచేపట్టాలనిఆయనకోరారు. గ్రామాలు పరిశుభ్రంగా వుండేలా చూసుకో వలస న బాధ్యత మీ పై ఉందన్నారు.మురుగు కాల్వలు పరిశుభ్రంగా ఉండాలని,అలా ఉన్ననాడు గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.అలా ఉన్ననాడు ప్రజలకు ఇబ్బందులు ఉండవన్నారు. మన మిత్రకంపెయిన్ లో బాగంగా 0 నుండి 5 సంవత్సరాల వయసున్న పిల్లలందరికి ఆధార్ జనరేట్ చేయాలన్నారు.ఈ నెల 21 నుండి 23 వరకు జరుగబోవు స్వర్ణ ఆంధ్ర సంకల్పం కోసం అన్ని సచివాలయలు గ్రామ స్థాయి లో నివేదిక లతో సిద్ధం గా వుండాలని ఆదేశాలు జారీ చేశారు. సిటిజెన్స్, ఈ కె వైసీ, టాక్స్ లు, హౌస్ హొల్డ్స్ ఆధార్ అసెస్ మెంట్స్ స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో అప్లోడ్, పీ జీ ఆర్ ఎస్ రెడ్రిషల్ తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో

యస్. రఘునాధాచారి, ఈ ఓ పీ ఆర్ డి యస్ గణేష్, మండలంలో 19 గ్రామ సచివాలయాల పంచాయతీ సెక్రటరీలు తదితరులుపాల్గొన్నారు.

## హుకుంపేట సాఫీగా.సర్వసభ సమావేశం.





**హుకుంపేట పెన్ పవర్ మే 8:** అల్లు సీతారామరాజు జిల్లా. హుకుంపేట మండలం. ఎంపీపీ. కూడా రాజబాబు. ఆధ్వర్యంలో. అధికారులు. మరియు నాయకులు.మధ్య. సర్వ సభ సమావేశం సాఫీగా. జరిగింది. ఇందులో పలు అంశాలు. నాయకులు అధికారులకు. తెలియజేయగా. వాటిని పరిశీలన. చేస్తామనిఅధికారులు.వారికి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఆర్గానిక్. పద్ధతిలో. వ్యవసాయం. రైతులతో చేయిస్తున్నారని. అలాగే సబ్సిడీలో విత్తనాలు అందిస్తున్నామని. ఆమె.తెలిపారు. సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను రైతులు అందిరిస్తున్నారని. అని రైతులు వినియోగించుకోవాలని. ఆమె అన్నారు. హుకుంపేట మండలం. బూర్జ. ఎంపీటీసీ. హరి. మాట్లాడుతూ. బూర్జ గ్రామంలో. సుమారు. ఎనబయ్. గ్రామాలు ఉన్నాయని. ఏదైనా అత్యవసర సమయంలో. హాస్పిటల్ కి వెళ్లాలంటే. దూరమవుతుందని. దానివల్ల. అనారోగ్యానికి గురైన వాళ్ళు. ప్రాణాలు పోయే పరిస్థితులు కూడా చాలానే ఉన్నాయని. ఆయన ప్రస్తావించారు. కాబట్టి బూర్జ గ్రామం. ఇటు అరకు వ్యాలీ. ఇటు అనంతగిరి. ఉప్ప. ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలకు. దాదాపు 40 నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని. మరియు బూర్జ గ్రామం చుట్టుపక్కల. ప్రజలకు అనుకూలంగా ఉండేటట్టు. బూర్జ గ్రామంలో. ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం నిర్మించాలని. ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇదే విషయం మీద. గత కలెక్టర్. సుమిత్. వద్ద కూడా ఈ ప్రస్తావని పెట్టామని. ఆయన అన్నారు. అలాగే గ్రామాల్లో ఈ వేసవిలో మంచినీటి పదవి లేకుండా. చూడాలని అధికారులను. ఎంపీపీ మరియు నాయకులు కోరారు. అలాగే హుకుంపేట మరియు ఉప్ప.ఆరోగ్య కేంద్రం. డాక్టర్లతో మాట్లాడుతూ. మలేరియా మరియు డెంగ్యూ. మరియు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా. ఉండాలి అంటే. ప్రజలకు ఆరోగ్యం మరియు పరిసరాలపై చక్కని అవగాహన ఎంతో అవసరమని వారిని సూచించారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ. వైస్ ఎంపీపీ. ఎంపీడీవో. మరియు ఏవో. మరియు ఎంపీటీసీలు. గ్రామపంచాయతీ సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.

## రింతాడ పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 8:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోడం జరిగింది.గురువారం నాడు రింతాడ గ్రామంలో జరిగిన సమావేశంలో పంచాయితీ నాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ కమిటీ అధ్యక్షులు గా వాడేలు పాండురాజును, ఉపాధ్యక్షులుగా సాగిన రామరావును, ప్రధాన కార్యదర్శులుగా సెగ్గే సంజీవరావు,మొట్టడం శరభన్న దొర ను అలాగే కోశాధికారి గా రాజపు రాజును మరియు కార్యదర్శులు, సహాయ కార్యదర్శులుగా జల్లి లక్ష్మమ్మ, సాగిన చిన్నయ్య పాడల్, కిల్లో సింహాచలం, తగ్గి శ్రీరాములు, మడపల లక్ష్మి, సోమేల లోవకుమారి లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి.కె.వీధి మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ,పంచాయితీ నాయకులు పాల్గొన్నారు.

## ' నవధాన్యాలు సాగు -నేలతల్లి బాగు.

- పీ.ఎం.డీ.ఎస్.నవధాన్యాల బ్యాగుల.తయారీ.



**గుమ్మలక్ష్మీపురం. మే 8.పెన్ పవర్.** ఇరిడి గ్రామంలో రైతు సేవ కేంద్రం ఆర్.ఎస్.కె వద్ద జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి.పి షణ్ముఖ రాజు.మరియు మండల వ్యవసాయ అధికారి.సిహెచ్ ప్రసాద్. ఆధ్వర్యంలో ' నవధాన్యాలసాగు - నేలతల్లి బాగు.అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ. పి.ఎం.డి.ఎస్ నవధాన్యాల 300 బ్యాగులు. మరియు ప్రత్తి పంటకు 100 బ్యాగులను తయారీ చెయ్యటం జరిగిందని. మరియు ఈ నవ ధాన్యాలు వరి పంటకు ముందు తేలికపాటి దుక్కులు వేసుకొని, ఈ నవధాన్యాలు ఎకరానికీ 12 కేజీలు చొప్పున వేసుకోవడం వల్ల, నేలలో గల సూక్ష్మజీవులు వృద్ధి చెందటానికి, అన్ని రకాల మొక్కల వేర్లు భూమిలోకి వెళ్ళటం వల్ల నేల గుల్లభారి నేలలో నీటి సంగ్రహణ శక్తి పెరిగి వర్షాభావ పరిస్థితుల్లోను పంటల సాగుకు అనువైన వాతావరణాన్ని ఏర్పడుతుందని, అలాగే. ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెందుతాయని.ప్రతి ఒక్క రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తే మన ఆరోగ్యాలు, భూమి తల్లి బాగుంటాయని వారు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో ఎం.టి.ఎల్.వై.గణేష్ శరత్ చంద్ర, వి.ఏ.ఏ.ఏ శివ. మరియు ఏం.టీ లు.ఎల్ నరసింహ,జె నిర్మల దేవి, డిల్లేశ్వర రావు, పరశు రాం, వెంకటేష్, శ్రీవాణి, శ్రీహరి, ఊర్వశీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన





- దాతల నుంచి 149 యూనిట్ల రక్తం సేకరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
- రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, డీఆర్వో భవానీ శంకర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 08 :** జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి దాతల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులతో పాటు మొత్తం 149 మంది దాతలు ముందుకొచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గురువారం వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం, ఇండియన్ రెడె క్రాస్ సొసైటీలు జిల్లా కలెక్టరేట్ పరిధిలోని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో, జిల్లా పరిషత్ కూడలిలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వేర్వేరుగా శిబిరాలు ఏర్పాటు చేశాయి. రక్తదాన ఆవశ్యకతను తెలుపుతూ జిల్లా కలెక్టర్ పిలుపు ఇవ్వడంతో జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కలెక్టరేట్ శిబిరంలో 143 మంది, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఆరుగురు రక్తదానం చేశారు. ఈ మేరకు రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఆదిలీల ఫౌండేషన్, కలెక్టరేట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి రక్తదానం చేసిన జిల్లా కలెక్టర్ అందరిలో స్ఫూర్తినింపారు.



కార్యక్రమంలో ఇండియ్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రవికుమార్, రావు, ఆదిలీల ఫౌండేషన్ ప్రతినిధి ఆదినారాయణ రాజు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు, వైద్యాధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ సంఘీభావ,విజయోత్సవ ర్యాలీ





**గాజువాక:పెన్ పవర్,మే08:**పాతగాజవాక కూడలిలో బాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కి సంఘీభావ, విజయోత్సవ ర్యాలీ జరిగింది. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది ఆడపడుచుల నుదుట కుంకుమ బొట్టు తుపాకీతో తుడిచేసిన ఉగ్రవాదులను అంతమొందించేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రదాని మోదీ నాయకత్వంలో పాకిస్తాన్ మరియు పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీరులో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంటకు భారత త్రివిధ దళాలు వైమానిక దాడులు జరిపి తొమ్మిది ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయని అన్నారు. వైమానిక దాడులకు నాయకత్వం వహించిన కల్నల్ సోఫియా కురేషి,వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మహిళలు కావడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావడం విశేషం అన్నారు. భారత దేశంలో ఉన్న నూట నలభై కోట్ల మంది భారతీయులు ప్రధాని మోదీ , సైనికుల వెంటే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, కృష్ణంరాజు, బొండా యల్లాజీరావు,రోహిణి, పావని, అనిత,మాజీ సైనికులు రౌతు గోవింద్, నాగేశ్వరరావు, ములకలపల్లి ప్రకాష్, హిందూ ధర్మ పరివార్ సంతోష్, బాస్కరబట్ల ప్రసాద్ శర్మ, కృష్ణారెడ్డి,రాజశేఖర్, ఈశ్వరరావు,వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి, ఎమ్మెల్యే నూతన క్యాంపు కార్యాలయానికి భూమి పూజ

**గాజువాక : పెన్ పవర్,మే08:**నూతన టిడిపి కార్యాలయం మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు 66వ వార్డు బీసీ రోడ్డు పాత దేవి టాకీస్ ప్రాంగణంలో భూమి పూజను గాజువాక శాసనసభ్యుడు ,ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు దంపతులు చేతుల మీ దుగా పార్టీ శ్రేణులు నిర్వహించారుఈ కార్యక్రమంలో వారి సోదరుడు పల్లా శంకర్రావు జీవీఎంసీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు పల్లా శ్రీనివాసరావు నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ టిడిపి సీనియర్ నాయకులు పిల్లల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలి



**పెద్దాపురం, పెన్ పవర్, మే 8 :** సాక్షి దిన పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు నిర్వహించడాన్ని గురువారం పెద్దాపురం నియోజకవర్గ పాత్రికేయులు ఖండించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ జర్నలిస్టులు అడపా వెంకట్రావు, ఐజేయు సభ్యులు రాకుర్తి రాంబాబు, పలు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసుల తీరును నిరసిస్తూ ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా పత్రికా ప్రతినిధులు, కార్యాలయాలపై దాడులు ఆపాలని, పత్రికా స్వేచ్ఛను పరిరక్షించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, డి. క్రాంతికుమార్, చల్లా విశ్వనాధంలు మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పాత్రికేయులు పెమ్మాడి వీరభద్రర్మ, బిక్కిన వెంకట్, చవ్వాకుల ఈశ్వరరావు, ఉప్పలపాటి చంద్రదాస్, జి.సుబ్రహ్మణ్యం, గంగాధర్, అడ్డగర్ల సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫారం పాండు పనులను ప్రారంభించిన సర్పంచ్ దుర్జో



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 8:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు పంచాయతీ చింతపల్లి క్యాంపు నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులతో చేపట్టే ఫారం పాండు పనులను స్థానిక సర్పంచ్ పాంగి దుర్జో స్థానిక ఎంపీటీసీ సాంబమూర్తి తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిలో మంగరాజు అనే రైతు భూమిలో 1,22,000 రూపాయలు అంచనా వ్యయంతో పారం పండ్ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, కూటమి నాయకులు సన్యాసిరావు, వార్డు సభ్యులు సిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి పురస్కరించుకొని శ్రీమహావిష్ణువు ప్రత్యేక పూజలు



**గాజువాక :పెన్ పవర్,మే08:** గరుడాద్రి కొండపైకొలువై ఉన్న ఏడుకొండల స్వామి కొత్త గాజువాక బానోజి తోటవాంబే కాలనీ కొండపై స్వామికి ఎంతో ఇష్టకరమైన తులతో పూజాది కాలు నిర్వహించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వైశాఖ మాసం శుద్ధ ఏకాదశి మహా విష్ణువుకి అత్యంత ప్రీతికరమైన మాసం లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.


స్వామి వారి ప్రత్యేకమైన ఎంతో ప్రీతి పాత్రుడైన తులసి పుత్రాలతో స్వామికి అర్చన కార్యక్రమం , విష్ణు పారాయణం భక్తులు ఏ స్వయంగా నిర్వహించడం విశేషం

సేవా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా

ఆలయ ట్రస్ట్ ఈ సభ్యులు చర్యలు తీసుకున్నారు. తులసమాలతో పూజ శీఘ్ర వివాహం కొరకై మరియు సంతానం కొరకై అష్టైశ్వర్యాలు సిద్ధించడానికి. ఇంట్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ఏకాదశి రోజున ఈ తులసి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు . స్వామివారి అనుగ్రహాన్ని పాత్రులయ్యారు.

## చిల్లంగి వెంకటేశ్వరస్వామి కళ్యాణం కమనీయం.

**-కన్నుల పండుగగా 46 వ వార్షిక కళ్యాణ మహోత్సవం**





**కిర్లంపూడి,పెన్ పవర్,మే 8 :** కిర్లంపూడి మండలం చిల్లంగి శ్రీనివాసనగరంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 46వ వార్షిక కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి కన్నుల పండగగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ అర్చకులు, పలువురు వేద పండితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వైఖానస ఆగమ శాస్త్ర రీత్యా స్వామి వారి కళ్యాణం 69 మంది సామూహిక దంపతులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు చిల్లంగి గ్రామం తో పాటు, కిర్లంపూడి,జగపతినగరం, చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఆ సౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 13 వ తారీకు వరకు స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు స్వామి వారికి ఉదయం, సాయంత్రం విశేష పూజలతో పాటు పలు పూజా కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 13 వరకు నిర్వహించే స్వామి వారి 46వ వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించడమే కాకుండా, స్వామి వారి కృపా కటాక్షములు పొందాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ సందర్భంగా భక్తులను కోరారు.

## మార్టేరు శాఖ గ్రంధాలయంలో అవగాహన సదస్సు



**పెనుమంట్ర,పెన్ పవర్, మే-08:**మండలంలోని మార్టేరు శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఎల్.వి సూర్య నారాయణ మూర్తి పిల్లలకు శ్లోకాలు, వాతావరణం మార్పులు గురించి చెప్పడం జరిగిందని గ్రంథపాలకుడు పి.టి. ఎస్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఆంగ్ల అధ్యాపకురాలు పి సువర్ణ గౌరి పిల్లలకు యెగా నేర్పించినట్లు తెలిపారు. జనరల్ నాలెడ్జ్ మీద పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో యస్ జశ్వంత్, యస్ రామచరణ్, టి. రఘు నందన్, టి. కార్తికేయ రెడ్డి, యస్ ప్రణావ్, కె తనూష, డి జయంత్ నీలారెడ్డి, పి నాగశ్రీ రామిరెడ్డి, టి హసిని, కె దీక్షిత లక్ష్మి ప్రసన్న, బి ఆశ సరయు తదితరులు పాల్గొన్నరు .ఈ కార్యక్రమాన్ని మానవత మరియు గ్రంధాలయ సిబ్బంది కలిసి నిర్వహించినట్లు తెలిపారు.

## నెగ్గిపూడి గ్రామ టిడిపి నూతన కమిటీ నియామకం





**పెనుమంట్ర,పెన్ పవర్, మే-08:**మండలంలోని నెగ్గిపూడి గ్రామం లో టిడిపి అధ్యక్షుడిగా చిర్ల బాలాజీ రెడ్డి, సెక్రటరీగా కట్టా వెంకట రమణ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎన్నికైన బాలాజీ రెడ్డి, వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమంలో దూసుకుపోతుందని అన్నారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులందరికీ చేరేలా పనిచేస్తామన్నారు. తమని అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు తెలుగు తమ్ముళ్లు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్ష కార్యదర్శులకు నెగ్గిపూడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెలగల మల్లికార్జున రెడ్డి, కడలి సుబ్రహ్మణ్యం, గుబ్బల వెంకటేశ్వరరావు, బొబ్బిలి నాగేశ్వరరావు, కడలి పరమేశ్వరి వెంకటేశ్వరరావు, షేక్ బాబ్జి, షేక్ ఆలీ, పాల రామకృష్ణ, తోలేటి రాంబాబు, కీర్తి చైతన్య తదితర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పీఏసీఎస్ మాజీ సీఈవో మృతి



**పెద్దాపురం, పెన్ పవర్, మే 8 :** పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ సీఈవో పెద్దింటి సీతా వెంకట నరసింహాచార్యులు (61) బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. కట్టమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సీఈఓగా ఆయన సుదీర్ఘకాలం పనిచేసి గత ఏడాది పదవీ విరమణ చేశారు. ఉద్యోగ సమయంలో పీఏసీఎస్ ద్వారా పలు రైతు సేవా కార్యక్రమాలతో పాటు రైతులకు ఎన్నో పథకాలను చేరువ చేసేందుకు కృషి చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా టిఎస్ఎన్ విజయం



**పెద్దాపురం, పెన్ పవర్, మే 8 :** పెద్దాపురం బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా తటవర్తి సత్యనారాయణ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు సారా మురళీ శ్రీనివాస్, వందే విజయరాజ్ కుమార్, కె.ఎస్.నాయుడు తెలిపారు. గురువారం బార్ కార్యవర్గం ఎన్నిక సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అసోసియేషన్ భవనంలో సందడి నెలకొంది. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా ఎన్.దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీగా ఎస్.కె. వల్లిబాబు, జాయింట్ సెక్రటరీగా కందుల వెంకటచలం, కోశాధికారిగా మడికి రాంబాబు, లైబ్రరీ సెక్రటరీకి కొండ్రు సతీష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పేరిశెట్టి బాలకృష్ణ ఎన్నికయ్యారు. అలాగే లేడీ రిప్రజెంటేటివ్ గా సిలపరశెట్టి విశాలాక్షి, సూపర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ గా దేవులపల్లి సూర్యనారాయణమూర్తి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ గా ఎ.వి. జనార్ధన్, సకురు దుర్గారావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్స్ గా జమ్మి వెంకట కృష్ణారావు, పలివెల చిన చంటి, వై.యు.ఎస్. గణేష్ కుమార్, వి.వి.ఎస్. నారాయణమూర్తి, లేడీ ఎగ్జిక్యూటివ్ గా కాపవరపు సూర్యప్రభ గెలుపొందారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ సాగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు, సిబ్బంది, తదితరులు అభినందించారు.

## మినీ గూడ్స్ ఆటో వెహికల్స్ నడిపేవారికి ట్రాఫిక్ రూల్స్ పైన సైబర్ నేరాల పైన అవగాహన






**కాకినాడ. పెన్ పవర్ మే 8 :**కాకినాడ వార్ఫ్ రోడ్ లో ఉన్న మినీ గూడ్స్ ఆటో వెహికల్స్

యూనియన్ ఆఫీస్ నందు ఉన్న ఆటో డ్రైవర్ లకు యాజమానులకు సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఎన్. రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగుటకు ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడమే ప్రధానకరణం అన్నారు. అతివేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. గూడ్స్ ఆటో లలో పరిమితికి మించి లోడ్ తీసుకు వెళ్ళరాదని, ప్రయాణికులను గూడ్స్ ఆటో లో తీసుకోని వెళ్ళరాదని, విద్యార్థులు స్కూల్ /కాలేజ్ లకు , వెళ్లే సమయాల్లో రాంగ్ పార్కింగ్లు చేసి లోడింగ్ అన్లోడ్ చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం చేయరాదని సూచించారు. గూడ్స్ ఆటోలు ఎప్పటికప్పుడు పూర్తి కండిషన్ లో ఉండే విధముగా చూసుకోవాలని, ప్రతి గూడ్స్ ఆటో డ్రైవర్ యూనిఫారం ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూలి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని అన్నారు. మద్యం తాగి వాహనం నడపవద్దని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని

భారీ వాహనాలు నో ఎంట్రీ సమయంలో కాకినాడ టౌన్ లోకి ప్రవేశించ రాదని అన్నారు. ఆటోలలో డ్రైవర్ కి ఇరువైపులా కూర్చో పెట్టారదని,మెయిన్ రోడ్ నందు క్రమపద్ధతిలో లెఫ్ట్ సైడ్ సింగిల్ లైన్ లో పార్కింగ్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 పీఎస్, ఇన్స్పెక్టర్ న ఎన్. రమేష్ మరియు ట్రాఫిక్-1పీఎస్,ఎస్సై, పి. కిషోర్ కుమార్ హాజరయ్యారు.

## డి ఎస్ సి అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ శిక్షణ ప్రారంభం



**కాకినాడ. పెన్ పవర్ మే 8 :** కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన డి ఎస్ సి ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు గురువారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఆర్థిక భారం కారణంగా శిక్షణ తీసుకోలేని నిరుద్యోగ యువతను ప్రోత్సహించే లక్ష్యంతో కాకినాడకు చెందిన ప్రఖ్యాత శ్యామ్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు నాలుగు రోజుల క్రితం ఆన్లైన్ ద్వారా అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా విశేష స్పందన లభించింది. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఇప్పటివరకు సుమారు 1000 మంది అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం నమోదు చేసుకోగా, గురువారం ఎంపీ ఉదయ శ్రీనివాస్ వర్చువల్ గా ఆన్లైన్ ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. అభ్యర్థుల నుండి వస్తున్న స్పందన దృష్టిలో ఉంచుకుని ఉచిత శిక్షణ కోసం నమోదు చేసుకునేందుకు రేపటి వరకు గడువు పొడిగించామని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అల్లూరికి ఘన నివాళులు



**జగ్గంపేట, పెన్ పవర్, మే 8:** సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు భగత్ సింగ్ నగర్ కాలనీలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మరుకుర్తి యేసు మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల కోసం కుటుంబాన్ని వదిలి బ్రిటిష్ దొరలని ఎదుర్కొన్న మన్యం వీరుడు అని కొనియాడారు. సామ్రాజ్యవాదంలో ఏ దేశం మీద పడిన ఆ దేశంలో ఉన్నటువంటి సంపద కలిగే సంపదను దోచుకుపోవడానికి సామ్రాజ్యవాదులు ప్రయత్నం చేస్తారని ఆరోజు అల్లూరి నడిచిన ఆ బాట సామ్రాజ్యవాద వ్యతిరేకంగా నిలబడ్డారని ఆయన కృషి ప్రార్థితంగా తెల్లదొరలు దేశం విడిచి వెళ్లారని, కానీ మరలా ఈ దేశంలో ఉన్నటువంటి భూస్వామ్యం పెట్టుబడిదారి వర్గాలు ఆదివాసీలు అడవి నుండి పంపించి వేయడానికి అక్కడ ఉన్నటువంటి సంపదలు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని వారిని భూమి నుండి తరిమేయాలని చూస్తున్న పాలక పార్టీలు చర్యలను ఎండగట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పి వైవె ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గంటా బాలరాజు, చిన్నారి, వీర వేణి, తదితరులు పాల్గొన్నారు.

## రమా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

- జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్న డిఎస్పి వినీష






**ఆత్రేయపురం పెన్ పవర్ మే 8:** కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం లో వేయించి యున్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ సన్నిధి లో గురువారం వేకువ జామున స్వామివారి మేలుకొలుపు సేవ, విశిష్ట సేవ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఆలయ సన్నిధిలో ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం శాస్త్ర యుక్తంగా పెళ్ళికొడుకులు పెళ్ళికూతురు గా అలంకరణ చేసి పెళ్లి పీటలపై కూర్చోబెట్టి కళ్యాణం ఎంతో అద్భుతంగా అర్చకులు వాడపల్లి శేషాచార్యులు వేదమంత్రోత్సవాలనడమ కళ్యాణ మహోత్సవం జరిగింది. రాజమహేంద్రవరం ఎక్సేంజ్ డిపార్ట్మెంట్ డిఎస్పి వినీష కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు . వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేయగా ఏ. శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**జగ్గంపేట, పెన్ పవర్, మే 8:** గండేపల్లిలోని వెలసిన అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోరీత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల కళ్యాణం మహోరీత్సవంలో భాగంగా స్వామివారికి ఉదయం సాయంత్రం పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ పసగాడ రామకృష్ణ తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని నందిపాటి రాంబాబు, అమ్మాజీ దంపతులు పీటలపై కూర్చుని జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కి మదత్తుగా భారీ ర్యాలీ




**జగ్గంపేట, పెన్ పవర్, మే 08:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో గురువారం ఎన్నారై కల్లేపల్లి రాజేష్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కి మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మద్దతుగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. పహాల్గం ఉగ్రదాడి 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరుతో దాడి చేసి ఉగ్రవాదులను మట్టుపెట్టింది. ఈ ఆపరేషన్ సింధూర్ కి నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వానికి, భారత రక్షణ వ్యవస్థ కి మద్దతు తెలుపుతూ భారీ భారత జెండా తో భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ చేసారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పహాల్గంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దుశ్చర్యలకు ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకు నివాళులు అర్పిస్తూ, ఆపరేషన్ సింధూర్ కి మద్దతుగా కల్లేపల్లి రాజేష్, వారి కుటుంబ సభ్యులు, జనసైనికులు కలిసి ర్యాలీ నిర్వహించామన్నారు. ఉగ్రవాదాన్ని తరిమి కొట్టడానికి భారత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న భారత ప్రజల మద్దత్తు ఉంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి రాజేష్ కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, కాట్రావులపల్లి ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## కొండరెడ్డి గిరిజనులకు ఇరువురికి ప్రమాదాలు





**వి.ఆర్.పురం పెన్.పవర్.మే 8:**ప్రధాన రహదారి పై జరిగిన ప్రమాదంలో ఇరువురు కొండ రెడ్డి గిరిజనులకు ప్రమాదాలు సంఘటన చోటు చేసుకుంది.బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని తుమ్మిలేరు పంచాయితీ పరిధిలోని గొందూరు గ్రామానికి చెందిన పొగల హరికృష్ణా రెడ్డి,కెచ్చేల కిరణ్ అనే ఇరువురు కొండరెడ్డి గిరిజనులు మండల కేంద్రానికి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనం పై తమ గృహాలకు వెళ్తుండగా అటవీ ప్రాంతంలో ఒక చప్టా వద్ద ఎదురుగా టాటా మ్యాజిక్ వాహనం ఢీ కొనటంతో టు వీలర్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలు కావటంతో అటుగా వస్తున్న మరో వాహనం పై ఇరువురునీ రేఖపల్లి పి.హెచ్.సి.లో చేర్పించారు.ఈ ప్రమాదంలో పొగల హరికృష్ణా రెడ్డి అనే వ్యక్తి కు తలకు, ముక్కుకు,పై పెదవికి తీవ్ర గాయాలు అయ్యాయి,కెచ్చెల కిరణ్ కు స్వల్ప గాయాలు కావడంతో వైద్యులు ఇరువురికి ప్రథమ చికిత్స నిర్వహించి,తీవ్రగాయాలు అయిన పొగల హరికృష్ణా రెడ్డి ని మెరుగైన వైద్యం కోసం కూనవరం మండలం కోతులగుట్ట వైద్యశాల తరలించారు.

## విభిన్న రంగాలలో ప్రావీణ్యతకు వేసవి విజ్ఞాన తరగతులు దోహదపడతాయి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 8:** విభిన్న రంగాలలో ప్రావీణ్యతకు వేసవిజ్ఞాన శిక్షణా తరగతులు దోహదపడతాయని డాక్టర్ చక్రపాణి చక్రవర్తి అన్నారు. స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించబడుతున్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు గురువారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి. శిక్షణ తరగతుల్లో పాల్గొన్న పిఠాపురానికి చెందిన డాక్టర్ చక్రపాణి విద్యార్థులకు దేశభక్తి గీతాలు నేర్పించారు. అక్షరాలతో చిత్రాలు గీయుట, సైన్స్ లో దాగివున్న మ్యాజిక్ ట్రిక్స్ ను విద్యార్థులకు వివరించారు.ఈ వేసవి వ్జిన తరగతులను వేసవి విడిది గా మనకు తెలియని ఎన్నో విషయాలు ఈ తరగతులలో తెలుసుకొని ఉపయోగించు కోవాలి అని కోరారు. శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయులు చాగంటి నరసింహారావు ,47 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బూరుగు వాడ వరకు తారు రహదారి వేయ్యాలి.



**-బూరుగువాడ గ్రామాన్ని సందర్శించిన నాయకులు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.మే 8:**మండలంలోని పెద్దమట్టపల్లి జంక్షన్ నుండి బూరుగువాడ వరకు రహదారి కు వెట్ మిక్స్ వేసి వదిలేసి సుమారు మూడు సంవత్సరాలు అయినా తారు రహదారి వేయకుండా వదిలేయడం జరిగిందని,ఈ రహదారి ను తక్షణమే తారు రహదారి నిర్మాణం బూరుగువాడ తదితర ఆరు గ్రామాల ప్రజలకు రహదారి మార్గం కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ప్రభుత్వాన్ని కోరారు.గురువారం పులి.సంతోష్ కుమార్,స్థానిక సర్పంచ్ వెట్టి.లక్ష్మి, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్,బూరుగువాడ గ్రామాన్ని సందర్శించి,ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక గిరిజన గ్రామానికి సగం రహదారి వేసి మూడు సంవత్సరాలైనా తారు రహదారి వేయకుండా వదిలి వేయడం అనేది అధికారుల నిర్లక్ష్యం తప్పా మరొకటి కాదని



అన్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ఆగిపోయిన రహదారిను తక్షణమే నిర్మాణం చేపట్టాలని,డిమాండ్ చేశారు.లేదంటే గ్రామస్తులతో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి,కమ్మ చిచ్చు సత్యనారాయణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టంలో సమస్యలు పరిష్కరించాలి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మే 8:**ఉపాధి హామీ చట్టంలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కారించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గురువారం పెంటపాడు మండలం చింతపల్లి ,ముదునూరు, రాచర్ల గ్రామాల్లో పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలను కలుసుకొని వారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూలీల పని ప్రదేశంలో ఎండ తీవ్రత టెంట్ హౌస్, ప్రాథమిక చికిత్సకు సంబంధించిన మెడికల్ కిట్లు లేకపోవడం, పనిముట్లు కేటాయించక పోవడం, సమ్మర్ అలవెన్స్ నిధులు ఇవ్వకపోవడం , పనిచేసిన శ్రామికులకు బకాయిలు సకాలంలో ఇవ్వకపోవడం వంటి సమస్యలతో సతమత అవుతున్నారని తెలిపారు. సంవత్సరంలో నెల రోజులు కూడా ఉపాధి కూలీ పని కల్పించడం లేదన్నారు . చట్టంలో సంవత్సరానికి 100 రోజులు కల్పించాలని ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిధులు కేటాయింపులు తగ్గిస్తూ వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ తాడేపల్లిగూడెం నియోజవర్గ నాయకులు దిద్దే నాగేశ్వరావు, హాయ్ రాజు, కే.శ్రీనివాస్ కూలీలు పాల్గొన్నారు.

## జాతీయ సమ్మెలో పాల్గొనాలి



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్,మే 8:**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరుగుతున్న జాతీయ సమ్మెలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం రూరల్ కృష్ణయ్య పాలెం గ్రామంలో ఆయన పర్యటించి జాతీయ సమ్మె యొక్కప్రాధాన్యత అందులో ఉపాధి కూలీలు ఎందుకు పాల్గొనాలి అనే అంశాల మీద ఆయన మాట్లాడారు. ఉపాధి సమస్యల పరిష్కారం కోసం కూలీలు కూడా ఈ సమ్మెలో భాగస్వామ్యం అవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి గజ్జరపు రంగారావు మడిచర్ల సోమరాజు ఉపాధి మేట్లు తదితరులు మాట్లాడారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మే8:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాడేపల్లిగూడెం మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభ నుద్దేశించి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ అప్కాస్ విధానాన్ని రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలన్నారు. గత సంవత్సరం మునిసిపల్ కార్మికులు నిర్వహించిన 17 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలకు జీవో లు ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.అప్కాస్ కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోయిన వారి స్థానం లో వారి కుటుంబ సభ్యులతో భర్తీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈనెల 20 న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో మునిసిపల్ కార్మికులు పాల్గొంటారని, కార్మికుల సమస్యలపై కొనసాగింపు సమ్మె ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం కు మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తాడికొండ జయరాం కృష్ణ, కొడమంచిలి బాబు, తాడికొండ శ్రీను, ధనరాజ్,ధనాల శివయ్య, కళ్లేపల్లి మంగ తదితరులు నాయకత్వం వహించారు.

## ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు గల సన్మానం




**ఆత్రేయపురం పెన్ పవర్ మే 8:**2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అంకంపాలెం కుదప వెంకటేశ్వరరావు, మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గరిష్ట మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలలో అత్యంత మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళ కుమారి , సెంట్రల్ డెల్టా అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు , గ్రామ సర్పంచ్ ఎం. రాజు , ,విద్యాకమిటీ చైర్మన్ జి.ఆనంద్, విద్యార్థులకు దుస్సాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సెంట్రల్ డెల్టా అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి మాట్లాడుతూ చదువుతోపాటు సమాజంలో నడవడికను కూడా అలవర్చుకోవాలని పెద్దలపట్ల, గురువులు పట్ల గౌరవంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి సభ్యులు,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# పాకిస్తాన్ కి బుద్ధి చెప్పిన భారత్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ 'మే 8:**ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ భారతదేశం లో అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదేశం పాకిస్తాన్ లోని ఉగ్రశిభిరాలను ధ్వంసం చేసి100 మంది ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర తో మట్టుబెట్టి గట్టి హేచ్చరిక చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రపంచదేశాలు మద్దతు తెలిపాయని బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి నాయకులు పేర్కొన్నన్నారు. తాడేపల్లిగూడెం బిజెపి కార్యాలయం లో గురువారం నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో శ్రీదేవి మాట్లాడారు.ఆక్రమిత కాశ్మీర్ తో పాటు పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిభిరాల పై భారత సైన్యం వ్యూహాత్మకంగా దాడిచేసి సుమారు 100మంది ఉగ్రవాదుల ను మట్టు బెట్టారని తెలిపారు.
నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ఎన్ డి ఎ ప్రభుత్వం దేశ సైనిక శక్తి సామర్థ్యలను ప్రపంచానికి చాటి చెప్పిందని కొనియాడారు. కాశ్మీర్ లోని అమాయక యాత్రికులు 26 మందిని పాశవికంగా కాల్చిచంపిన పాకిస్తాన్ పెంచిపోషిస్తున్న ఉగ్రవాదులను మట్టుబెట్టి తగిన బుద్ధి చెబుతామని ప్రధాని నరేంద్రమోడీ చెప్పిన మాట ప్రకారం ఆపరేషన్ సింధూర తో ఆర్మీ, భారత వాయుసేన, నావికా దళం సమన్వయంతో ఉగ్రశిభిరాలను నెలమట్టం చేశాయని వివరించారు. తద్వారా పాక్ ఉగ్రవాదులు దాడితో రగిలిపోయిన ప్రతి భారతీయుల కు ఆపరేషన్ సింధూర సంతృప్తి కలిగించిందన్నారు.బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ పాకిస్తాన్ కు తగిన బుద్ధిచేప్పేందుకునరేంద్ర మోడీ ప్రభుత్వానికి,
చేపట్టిన ఆపరేషన్ సింధూర కు ప్రతి భారతీయుడు మద్దతునిచ్చారని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతం చేసేవరకు మోడీ ప్రభుత్వం చేపట్టే చర్యలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు.బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర బాలాజీ మాట్లాడుడుతూ పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు8 ఉగ్రవాదులు 26 మంది యాత్రికులను కాల్చి చంపిన ఘటంన తో దేశం యావత్తు రగిలిపోయింది అన్నారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. భార్యల ఎదుటే భర్తలను ఉగ్రవాదులు కాల్చి చంపి ఆ మహిళల పసుపు కుంకాలు తుడిచివేసిన ఉగ్రవాదముష్కరులకు పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర పేరిట సైనిక చర్యలు చేపట్టిందని తెలిపారు. తద్వారా యావత్ ప్రపంచానికి భారతదేశ శాస్త్ర సాంకేతిక రక్షణ రంగ పటిష్టతను తెలియజేసిందని వివరించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదపోలు వీర రాఘవులు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్ర చర్యలతో 26 మంది అమాయక భారతీయులను పట్టని పెట్టుకున్న ముష్కర పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా పాక్ ఉగ్ర శిక్షణ శిభిరలపై దాడి చేసి 100 మందిని మట్టిబెట్టిందన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి నగేశ్ ,బిజెపి జిల్లా సీనియర్ నాయకులు కంచిమర్తి నాగేశ్వరరావు, గూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, పెంటపాడు మండల అధ్యక్షులు దత్తు ప్రసాద్, నియోజవర్గ కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముత్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎటువంటి ప్రమాదాలనైనా ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పిస్తున్నాం- ఆర్డీవో రాణి సుస్మిత





**కొవ్వూరు, పెన్ పవర్, మే 8:**ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో యుద్ధ హెచ్చరికల మేరకు ఎటువంటి ప్రమాదాలనైనా ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్ ద్వారా పెద్దల్లో అవగాహన కల్పిస్తున్నామని కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత అన్నారు. గురువారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీస్, రెవెన్యూ, ఫైర్ శాఖల అధికారులు ఆపరేషన్ సింధూర మాక్ డ్రిల్ నిర్వహణపై ప్రజలకి అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత మాట్లాడుతూ యుద్ధ హెచ్చరికల సమయంలో ప్రజలు ప్రమాదాలకు గురి అయినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఆపరేషన్ సింధూర మాక్ డ్రిల్ ద్వారా ప్రజలందరూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పరిస్థితుల దృష్ట్యా డివిజన్ స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. కొవ్వూరు డివిజన్లో ప్రజలకు ప్రమాదాలు జరిగినప్పుడు వైద్య సేవలు అందించేందుకు 26 హాస్పిటల్స్, 48 వైద్యాధికారులు, 150 మంది నర్సులు, 10 అంబులెన్సులు సిద్ధంగా ఉంటాయని తెలిపారు. "ఆపరేషన్ సింధూర మాక్ డ్రిల్" అవగాహన కల్పించడం జరిగింది. ఇటీవల భారత భూ భాగంలో పెహ్లగం ప్రాంతంలో పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ఆపరేషన్ సింధూర " నేపథ్యంలో యుద్ధ పరిస్థితుల సమయంలో ప్రజలు ఎలా స్పందించాలి, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన కల్పించడం ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఆ మేరకు భద్రత, ప్రాణ రక్షణ చర్యలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.
ప్రభుత్వం అందచేస్తున్న సమాచారం, అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఎప్పటికప్పుడు సూచనలను చేస్తూ అప్రమత్తం చెయ్యడం జరుగుతుందన్నారు. బాధ్యత కలిగిన పౌరులుగా మీ భాగస్వామ్యం ఎంతో కీలకం అన్నారు. సైరన్ అల్మరింగ్ మ్రోగించడం జరుగుతుందన్నారు. వాటిని అనుసరించి సురక్షిత ప్రాంతాల్లో ఉండడం, ప్రజలు వారిని వారు రక్షించుకోవడం, ఇతరులను రక్షించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.నాగేంద్ర కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో జే.సంధ్య, సిఐ పి.విశ్వం, మండల తహసిల్దార్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యస్ ఆర్ కె -వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, మే:8:**ఈ నెల పదవ తారీకు శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో యస్ ఆర్ కె ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని గురువారం నుంచి శనివారం వరకు నిర్వహించనున్న సందర్భంగా గురువారం జంగారెడ్డిగూడెం పట్టణానికి శాసనసభ్యులు చేరుకుని వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు మూడవ రోజు విజేతలకు శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేయనున్నారు ఈ కార్యక్రమంలో బి సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యాంచంద్ర శేషు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి యస్ కె ఆజాద్



**చింతలపూడి, పెన్ పవర్, మే:8:**పత్రికా కార్యాలయ లు పత్రికా ఎడిటర్ల ఇళ్ల పై దాడులు కక్ష్య సాధింపు చర్య కూటమి ప్రభుత్వం లో రాను రాను రాష్ట్రంలో జర్నలిస్ట్ లు,పత్రికా కార్యాలయాలు, ఎడిటర్ల్లు పై దాడులు పెరిగాయని,ప్రభుత్వం ఇటువంటి వాటి వి జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ యస్ కె అజాద్ కోరారు.సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి పై పోలీస్ లు ఎటువంటి ముందస్తు నోటీసు లు ఇవ్వకుండా సోదాలు జరపడం పట్ల ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఖండిస్తుంది అని అన్నారు. జర్నలిస్ట్ లు,పత్రికా కార్యాలయ లు పై దాడులు జరుగుతున్నాయి అని , పత్రికా స్వేచ్ఛ ను అనగదొక్కాలని చేయడం స్వేచ్ఛ ను హరించడం అని అజాద్ అన్నారు.ఈ సందర్భంగా పత్రికా కార్యాలయ లు, జర్నలిస్ట్ ల పై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ సి ఐ రాజశేఖర్ కు ప్రెస్ క్లబ్, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ తరు పున వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సాక్షి సీనియర్ జర్నలిస్ట్ యస్ కె అమీర్ పాషా,పాత్రికేయులు మోగ పర్తి కృపావరం,సంజయ్,బాలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జగ్గంపేట, పెన్ పవర్, మే 8: జగ్గంపేట మండలంలోని రాజపూడి 11కెవి ఇండస్ట్రియల్, జె.కొత్తూరు 11కెవి ఫీడర్ నందు మరమ్మత్తులు మరియు ట్రీ ట్రిమ్మింగ్ కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్రరావు తెలిపారు. శుక్రవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గుర్రంపాలెం, గొల్లలగుంట, మన్యంవారిపాలెం, బలభద్రపురం గ్రామాలకు మరియు బోరులకు, బావవరం వాటర్ ప్లాంట్ కు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులందరు ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు.

## నాటు సారాయి నిర్మూలన దిశగా సూచనలు జారీ చేసిన కెవియన్. ప్రభు కుమార్





**చింతలపూడి, పెన్ పవర్, మే:8:**ప్రొహిబిషన్ %ఐ% ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో మండలం లోని సీతానగరం గ్రామము లో రాబడిన విశ్వాసనీయ సమాచారము ప్రకారము నాటు సారాయి స్థావరాలు గ్రామ మహిళా పోలీస్ సమక్షంలో చేసిన దాడుల లో గార్లపాటి వెంకటేశ్వరరావు అను వ్యక్తి వద్ద నుండి నాలుగు లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని,తదుపరి విచారణ లో అతనికి నాటు సారాయి సరఫరా చేసిన చింతంపల్లి గ్రామానికి చెందిన బానవతు స్వాతి అను మహిళ పై పరారీ కేసు నమోదు చేయడమైనది,అలాగే మండలం లోని పాత నాటు సారాయి కేసులలో నిందితుడు గా ఉన్న మూడు ఈశ్వర్ ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బి యన్ యస్ యస్ చట్టం ప్రకారం హాజరు పరచి,బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది,
అలాగే ఈ రోజు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్ %ఐ% ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ ,ఏలూరు కె.వి. యన్.ప్రభు కుమార్ స్టేషన్ నకు అకస్మిక తనిఖీ కు వచ్చి స్టేషన్ అధికారులు, సిబ్బంది అందరితో నవోదయం 2.0 కార్యక్రమము నాటు సారాయి నిర్మూలన దిశగా తగు సూచనలు జారీ చేసినారు,ఈ దాడులలో స్థానిక ఎక్సైజ్ ఎస్.ఐ. అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు, అని సిఐ.పి.అశోక్ తెలిపినారు.

## దాడులు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**గోకవరం, పెన్ పవర్,మే 08 :** ప్రస్తుతం భారత్ పాక్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గురువారం స్థానిక దేవీ చౌక్ నందు స్థానిక తహశీల్దార్ సాయిప్రసాద్, ఎమ్పీడీఓ ఏ గోవింద్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతి స్పందనగా ప్రధాని నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పడం జరిగిందని,ఇది ఆరంభం మాత్రమేనని ఇంకా మున్ముందు మరిన్ని దాడులు నిర్వహించే అవకాశం ఉందని అన్నారు.ఈ సమయంలో శతృదేశం పాకిస్తాన్ మనదేశంపై ఏ సమయంలోనైనా దాడులు చేసే అవకాశం ఉందని , కాబట్టి మండల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ,ఎమ్మార్వో లు ప్రజలకు ఆయా సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర,దాసరి ధర్మరాజు, టీడీపీ మండల అధ్యక్షులు మంగరాతి రాము, సుంకర వీరబాబు,పులపర్తి బుజ్జి,పైలా శ్రీనివాసరావు, గండ్రెడ్డి శ్రీనివాసరావు,గునిపే భరత్,యాళ్ళ శేషు,ఆనంద్,మందపాటి సతీష్,కేబుల్ రాజు,నరాల శెట్టి వెంకన్న,బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరిని అవమానించిన వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పాలి



రెల్లుగడ్డలో అల్లూరి విగ్రహానికి క్షీరాభిషేకం

**అల్లవరం, పెన్ పవర్, మే 08:**అధికారంలో ఉన్నంత కాలం రైతుల సమస్యలు గాలికొదిలి వారి పక్షాన పోరాటం చేస్తున్నట్లు నిరసన తెలిపిన వైసీపీ నాయకులు అక్కడ నిర్వహించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటాన్ని చెప్పులతో ఉన్న తమ కాళ్ల వద్ద ఉంచి ఆయన్ను ఘోర అవమాన పరిచారని రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు మండిపడ్డారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ సమీపంలో బుధవారం నిరసన తెలిపన జిల్లాలోని వైసీపీ నేతలు అదే టెంట్లో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని వారి కళ్ల వద్ద ఉంచిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో దీనికి నిరసనగా అల్లవరం మండలం రెల్లుగడ్డలో టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అల్లూరి విగ్రహం వద్ద వైసీపీ నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేసి అనంతరం అల్లూరి విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతల తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన నాయకులు వెంటనే వైసీపీ నాయకులు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశం అంతా సింధూర్ ఆపరేషన్పై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండగా లేని సమస్యను ఉన్నట్లు చూపుతూ రైతులకు అన్యాయం జరుగుతోందని వైసీపీ నాయకులు నిరసనలు తెలిపారని, ఇదిలా ఉంటే అదే నిరసన శిబిరంలో అల్లూరి వర్ధంతిని నిర్వహించిన వైసీపీ నేతలు కనీస ఇంగిత జ్ఞానం లేకుండా చెప్పులు వేసుకుని వారి కాళ్ల దగ్గర అల్లూరి చిత్ర పటం పెట్టుకుని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం అల్లూరిని ఘోరంగా అవమానించడమేనని మండిపడ్డారు.ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు పాల్గొని వైసీపీ నేతల తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఓ మాజీ మంత్రి, ఇద్దరు ఎమ్మెల్సీలు, కొందరు మాజీ ఎమ్మెల్యేలు ఉన్న కార్యక్రమంలో ఇంతటి ఘోరానికి పాల్పడిన వైసీపీ నేతలు వెంటనే తమ తప్పిదాన్ని ఒప్పుకుని అల్లూరికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్చేశారు. ఈ నిరసనలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ డైరెక్టర్ కేవీ, మండల టీడీపీ కార్యదర్శి కొపనాతి తాతాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పచ్చిమాల ఏడుకొండలు, నాయకులు పోతుల నాగరాజు, ముత్తాబత్తుల రాంబాబు,

## ఆపరేషన్ సింధూర మాక్ డ్రిల్ నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగింది-జేసీ చిన్న రాముడు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 8:**ఆపరేషన్ సింధూర మాక్ డ్రిల్ నిర్వహణపై జిల్లా ప్రజలకి అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు పేర్కొన్నారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలో రోడ్ కం రైల్వే వంతెన వద్ద "ఆపరేషన్ సింధూర మాక్ డ్రిల్" అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు మాట్లాడుతూ ఇటీవల భారత భూ భాగంలో పెహ్లగం ప్రాంతంలో పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "ఆపరేషన్ సింధూర" నేపథ్యంలో యుద్ధ పరిస్థితులు సమయంలో ప్రజలు ఎలా స్పందించాలి, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అని, ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రయత్నం చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం పరిస్థితుల దృష్ట్యా ఎప్పటికప్పుడు సూచనలను చేస్తూ అప్రమత్తం చెయ్యడం జరుగుతుందని, బాధ్యత కలిగిన పౌరులుగా మీ భాగస్వామ్యం ఎంతో కీలకం అన్నారు. సైరన్ అల్మరింగ్ మ్రోగించడం జరుగుతుందన్నారు. వాటిని అనుసరించి సురక్షిత ప్రాంతాల్లో ఉండడం, ప్రజలు వారిని వారు రక్షించుకోవడం, ఇతరులను రక్షించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విపత్తు నివారణ సమయంలో స్పందించే విధంగా యుద్ధ హెచ్చరికల నేపథ్యంలో కూడా ఒక నిర్దిష్ట సమాచారం అనుసరించి ప్రజా స్పందన కలిగి ఉండాలన్నారు. ఇటువంటి సమయంలో గాయాలు బారిన పాడిన వారికి ప్రథమ చికిత్స అందజేయడం, తరలింపు ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, డీఎస్పీ భవ్య కిషోర్, ఆర్ఎంసి అదనపు కమీషనర్ పీవీ రామలింగేశ్వరరావు, జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్, తదితరులు యుద్ధ హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలను, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను, స్వీయ రక్షణ కోసం చర్యలపై ప్రజలలో చైతన్యం కలిగించే ప్రసంగాలు చెయ్యడం జరిగింది.



# అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలి

**జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు**

**కాకినాడ.పెన్ పవర్ మే 8 :**ఇంటర్మీడియేట్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు వివిధ శాఖల అధికారులను కోరారు.గురువారం మద్యాహ్నం ఇంటర్మీడియేట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 12 నుండి 20వ తేదీ వరకూ ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు మొత్తం 21,541 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. వీరిలో 15,933 మంది మొదటి సంవత్సర పరీక్షలకు, 5,608 మంది రెండవ సంవత్సర పరీక్షలకు హాజరౌతారన్నారు. వీరి కోసం జిల్లాలో మొత్తం 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి సంవత్సర పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకూ, రెండవ సంవత్సర పరీక్షలు మద్యాహ్నం 2-30 గంటల నుండి 5-30 గంటల వరకూ సిసి కెమేరాల పర్యవేక్షణలో జరుగుతాయన్నారు. వరీక్షలు సజావుగా నిర్వహించేలా పర్యవేక్షించేచందుకు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన హైపవర్ కమిటీ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు.సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా పత్రాలు, సామాగ్రి ఉంచిన స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ పంపిణీ, తిరిగి సేకరణ చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు,పరీక్షా కేంద్రాల వద్ద



పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను డిఆర్ఓ కోరారు. పరీక్షల తేదిలలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయాలని, వాటి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను పరిక్షల సమయంలో మూసివేయించాలని తహశిల్దారును ఆదేశించారు. జంబ్లింగ్ విధానంలో జరుగుతున్న ఈ పరీక్షల కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేందుకు తగిన బస్సు సర్వీసులు నడపాలని ఆర్టిసీ అధికారులకు సూచించారు. వేసవి అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా విద్యార్థులెవరికైనా అస్వస్థత కలిగితే తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఎఎన్ఎం ఆధ్వర్యంలో అన్ని పరీక్షా కేంద్రాలలో మెడికల్ పోస్టులు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖను కోరారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద పరిశు భ్రత, త్రాగునీరు ఏర్పాట్లు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లు, డిపిఓకు సూచించారు. పరీక్షల సమయంలో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అన్ని పరీక్షా కేంద్రాలలకు కల్పించాలని విద్యుత్ అధికారులను కోరారు. అన్ని శాఖలు సమన్వయంతో ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలను సజాపుగా నిర్వహించాలని డిఆర్ఓ వెంకట్రావు కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి ఐ.శారద, జిల్లా పంచాయితీ అధికారి వి.రవికుమార్, జిల్లా పరీక్షా కమిటీ సభ్యులు, వివిధ సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం ఆందోళన చెందుతున్న రైతులు.

**కిర్లంపూడి, పెన్ పవర్, మే 8:** మండలంలోని బూరుగు పూడి - సోమరాయణంపేట గ్రామాల మధ్య ఉన్న పంట పోలాల్లో విద్యుత్ స్తంభం శిధిల స్థితికి చేరుకుని ప్రమాదకరంగా మారింది. విద్యుత్ స్తంభం శిధిల చితికి చేరుకోవడమే కాకుండా విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతుండంతో పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. పూర్తిగా వైర్లు గాలికి వీచే సమయంలో కిందపడితే తెల్లవారుజామున పంట పొలాల్లోకి వెళ్లే రైతులకు గడ్డిలో వైర్లు కనిపించక ప్రమాదవసత్తు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల



పంటలు కోసే వరి కోత మిషన్ డ్రైవర్ త్రుటిలో ప్రాణాలు కాపాడుకున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి శిధిల స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించి వైర్లు కిందకి వేల పడకుండా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్న ఎంపీ సానా సతీష్ బాబు దంపతులు





**కాకినాడ.పెన్ పవర్ మే 08 :** వైశాఖ మాసంలో జరిగే కళ్యాణంలో భాగంగా కాకినాడ రామారావు పేట లో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం జరిగింది ఈ కళ్యాణంలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు సతీసమేతంగా పూజాధికార కార్యక్రమం లో పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. ఈ శివ కళ్యాణంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) కూడా పాల్గొన్నారు. సానా సతీష్ బాబు తన చిన్నతనం నుండి రామారావు పేట గాంధీనగర్ కాకినాడ నగర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు కావడంతో ఆలయం కిక్కిరిసింది. ఈ సందర్భంగా కళ్యాణం జరిపించిన దంపతులు సతీష్ బాబు ఆయన సతీమణి జ్యోతి ఈ శివ కళ్యాణంలో పాల్గొనడం తమకు చాలా ఆనందంగా ఉందని లోక కళ్యాణార్థం జరిగిన ఈ శివకళ్యాణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తాము ఆ మహా పరమేశ్వరుని కోరినట్టు తెలియజేశారు. ఈ కళ్యాణం ఏర్పాట్లు టేకు వెంకటరమణ దగ్గరుండి పర్యవేక్షించి కల్యాణంలో పాల్గొన్న దంపతులకు కళ్యాణ మహోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులందరికీ ఏ అసౌకర్యం కలగకుండా చూడడమే కాకుండా తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణంలో ఆలయ ఈవో సాయి బాబు,కూటమి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు,కాకినాడ నగర టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని),ఆళ్ల బాలకృష్ణ, నెక్కంటి శ్రీనివాస్,మేక లక్ష్మణమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ ప్రాంగణంలో శరణ్య ట్రస్ట్ మజ్జిగ చలివేంద్రం

**ప్రారంభించిన సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్**



**కాకినాడ. పెన్ పవర్ మే 8 :**వేసవి ఉష్ణోగ్రతల అధికంగా ఉంటున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు, సహాయకులకు కొంతమేర ఉపశమనం కలిగించెందుకు దోహద పడే విధంగా రంగ రామానుజ జీయ్యర్ స్వామి ఆధ్వర్యంలో శరణ్య ట్రస్ట్ పర్యవేక్షణలో ప్రతీయేటా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అనవాయితీ గా వస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం శరణ్య ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆసుపత్రి సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి ఆసుపత్రికి వచ్చే రోగులకు, సహాయకులకు మజ్జిగ వితరణ చేపట్టెందుకు ముందుకు వస్తున్న శరణ్య ట్రస్ట్ నిర్వహకుల సేవలు అభినందనీయం అన్నారు. ప్రతీ రోజు మూడు వేల నుండి నాలుగు వేల మందికి సరిపడగా మజ్జిగ ఉచితంగా పంపిణీ చేయడంమే గాకుండా శుచి, శుభ్రతకు ప్రాధాన్యత కల్పించే విధంగా ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువగా వేసవి కాలంలో శీతలపానియాలు సేవించడం హానికరమౌతున్న తరుణంలో ఇటువంటి సహజ సిద్ధమైన మజ్జిగ ద్వారా ఆరోగ్యం కాపాడుకునే అవకాశం ఉందని అన్నారు. శరణ్య ట్రస్ట్ ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రన్ని ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటేండెంట్ డాక్టర్ విఠల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇ.ఎన్.టి ప్రొఫెసర్ డాక్టర్ జి.ఎస్.ఎన్ మూర్తి, డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, డి.సి.ఎస్.ఆర్.ఎమ్.వో డాక్టర్ వి. వర ప్రసాద్,ఏ.ఆర్.ఎమ్.వో డాక్టర్ వై. లావణ్య,శరణ్య ట్రస్ట్ కన్వీనర్ వి.నూకరాజు,సెక్రటరీలు గాంధీ,లక్ష్మి పాల్గొన్నారు.

# కిమ్స్ ఆసుపత్రి లో మాక్ డ్రిల్స్ నిర్వహణ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ , అమలాపురం,మే 08 :**
కొనసీమ జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తమను తాము ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పించే ఉద్దేశంతో గురువారం అమలాపురం కిమ్స్ హాస్పిటల్లో మాక్ డ్రిల్ను నిర్వహించారు. భారత్ ,పాకిస్తాన్ మధ్య అసాధారణ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో, అత్యవసర పరిస్థితులను తట్టుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, జిల్లా ఫైర్ అధికారి గారి పర్యవేక్షణలో, అమలాపురం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ (%ాఖీూ%) మురళి కొండబాబు నేతృత్వంలో జిల్లా అగ్నిమాపక శాఖ విజయవంతంగా నిర్వహించింది.

మాక్ డ్రిల్లో హాస్పిటల్ సిబ్బంది, రోగులు మరియు ప్రజలు భాగస్వామ్యమై భవనం నుండి సురక్షితంగా బయటపడే పద్ధతులు, అగ్నిప్రమాద సమయంలో అనుసరించవలసిన జాగ్రత్తలు, అత్యవసర విరామ మార్గాల వినియోగం వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.

ఇలాంటి డ్రిల్లులు ప్రజల్లో అప్రమత్తతను పెంచడమే కాకుండా, విపత్తు సమయంలో వేగవంతమైన స్పందనకు తోడ్పడతాయని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు ఈ తరహా కార్యక్రమాలను సీరియస్గా తీసుకుని, నేర్చుకున్న సూచనలను అమలు చేయాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో అమలాపురం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మురళి కొండబాబు,అమలాపురం,ముమ్మిడివరం అగ్నిమాపక సిబ్బంది, కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్ ను కలిసిన గుల్లా ఏడుకొండలు.



**గోకవరం , పెన్ పవర్,మే 08 :**
తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉభయగోదావరి జిల్లాల యస్.సి సెల్ జోనల్ ఇంచార్జి , జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ లీగల్ అడ్వైజర్ గుల్లా ఏడుకొండలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసుల గురించి ,అరెస్టుల గురించి ఆయన జగన్ కు వివరించారు. అక్రమ కేసులకు భయపడితే కూటమి ప్రభుత్వ అక్రమాలను బయట పెట్టలేమని, తెగువతో ముందుకు వెళు న్న సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ అండగా నిలబడి వారికి అన్ని విధాల న్యాయసహాయం అందించాలని నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలని జగన్ సూచించారని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని, సంక్షేమం అందించిన మన ప్రభుత్వానికి విధ్వంసం సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు అతికొద్ది కాలంలోనే తెలుసుకున్నారని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందుకు వెళ్లాలని ప్రజలు మనకోసం ఎదురుచూస్తున్నారని మాట్లాడారన్నారు. జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి,మాజీమంత్రి తోట నరసింహం గురించి ప్రస్తావిస్తూ నరసింహం అన్న ఎలా ఉన్నారని అడిగిన జగన్ పార్టీ పిలుపుతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ,పార్టీ శ్రేణులను సమన్వయ పరుస్తున్న తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసారని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జగన్ సూచించారని గుల్లా ఏడుకొండలు తెలిపారు.

# "టిడిపి" సభ్యత్వంతో బాధిత కుటుంబానికి అండ

**రూ.5లక్షల చెక్కును అందించిన "పిల్లి" దంపతులు.**



**కాకినాడ.పెన్ పవర్ మే 8 :**కాకినాడ రూరల్:కార్యకర్తలను పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించుకోవడం తప్ప వారి మంచి చెడుల గురించి రాజకీయ పార్టీలు గానీ, ఆయా పార్టీల అధినేతలుగానీ పట్టించుకున్న సందర్భాలు అరుదని అటువంటిది దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు పేర్కొన్నారు. తూరంగి, పగడాల పేట గ్రామానికి చెందిన మల్లాడి రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందడంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు వలసపాకలలోని తమ నివాసం వద్ద "పిల్లి" దంపతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు మెచ్చి నారా లోకేష్ సారథ్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేవలం రూ .100 తో సభ్యత్వాన్ని పొందారన్నారు. ఒకేసారి కోటి మందికి బీమా క్లెయిమ్ చేసిన ఘనత జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేష్ దన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విద్యా ,వైద్యం,ఉపాధి తదితర సంస్కరణలు చేపడుతున్నారని, తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలనే బాధిత కుటుంబానికి పార్టీ అండగా నిలబడిందని అన్నారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మిరపల ప్రకాష్,తెలుగుదేశం పార్టీ నాయకులు గరికిన పెద్దరాజు, జాన్ ప్రసాద్, మోసా రమేష్, బాబ్జీ, చక్కా సత్తిబాబు, ప్రసాద్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అశక్తితో చదివితే అద్భుత విజయాలు తథ్యం



**పెనుమంట్ర, పెన్ పవర్, మే- 08:**ఆశక్తి తో చదివితే అద్భుతమైన విజయాలు వస్తాయని ఆచంట మండల మానవత అధ్యక్షులు కుక్కల లీల ప్రసాద్ అన్నారు. గురువారం ఆచంట మండల మానవత ఆధ్వర్యంలో పదవతరగతి పరీక్షలలో మండల స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో 583 మార్కులతో ప్రథమ స్థానం పొందిన వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పాఠంశెట్టి సౌమ్య శ్రీలేఖ, మండల స్థాయిలో తెలుగు మాధ్యమంలో 577 మార్కుల తో ప్రథమ స్థానం పొందిన కరుగోరుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి యడ్లపల్లి జై సాయి గణేష్ లను నగదు పారితోషికం, ప్రశంసా పత్రం లతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అద్భుతమైన ప్రగతిని సాధించి అత్యధిక మార్కులు సాధించడానికి ఇష్టపడి చదవడం మాత్రమే ఏకైక సూత్రం అని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మానవతా ఆడిట్ కమిటీ సభ్యులు నెక్కంటి శివన్నారాయణ, ఆత్మీయ సహకార కమిటీ కొమ్మనపెద్ది శర్మ, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుండా బత్తుల ఆనంద్ కుమార్, గౌరవ కుటుంబ సభ్యులు కొలుకులూరి సత్యనారాయణ, మండల శాఖ కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి మానేపల్లి వెంకటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసే విధంగా మంత్రి నిమ్మల అభివృద్ధి పనులు

**పెనుమంట్ర, పెన్ పవర్, మే 08:** రైతులకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా అందించడమే కూటమి ప్రభుత్వ ద్యేయమని నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొర బాబు అన్నారు. పెనుమాదం గ్రామంలో అభివృద్ధి పనులల్లో భాగంగా గురువారం ఉపాధి హామీ పనులను కూటమి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా దొర బాబు మాట్లాడుతూ కాజా డ్రైవ్ లో పెరిగిన తూటు,గుర్రపు డెక్కను గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పట్టించుకోకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర జలావనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో కాలువ పనులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి త్వరితగతిన జరిగేలాగా ప్రత్యేక శ్రద్ద చూపించి, పనులు వేగవంతం చేస్తూ మరియు కాలవగట్లు పై రైతంగానికి ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్ల పనులను వేగవంతం చేస్తున్నారు. పెనుమదం రైతాంగం తరపున నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు మంత్రి నిమ్మల రామానాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**



**కాకినాడ.పెన్ పవర్ మే 8 :**ప్రపంచ రెడ్ క్రాస్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆదేశాల మేరకు కరప ఎంపీడీఓ గ
ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించిన రక్తదాన శిభిరం లో రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిధులుగా పాల్గొని శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం చేయడం వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తవని మరొకరికి ప్రాణదానం చేసిన వారు అవుతారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించుకొని రక్త దాతలు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కూటమి కి చెందిన రాష్ట్ర, జిల్లా,మండల,గ్రామ స్థాయి నాయకులు,శ్రేణులు పాల్గొన్నారు.

## సురేపల్లి సుజాతను అరెస్టు చేయాలి

**కరీంనగర్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ పై అనుచిత పోస్ట్ పెట్టిన శతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేపల్లి సుజాతను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అధికారులకు బీజేపీ నేతలు పిర్యాదు చేసారు. దేశ భద్రతను, ఆర్మీనీ కించపరుస్తూ సోషల్ మీడియాలో సురేపల్లి సుజాత పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఆమెను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని బీజేపీ మహిళ నేతల ఆందోళన. శతవాహన యూనివర్సిటీ ముందు దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ..

## 2027లో పాదయాత్ర చేస్తా : వైఎస్ జగన్



**విజయవాడ పెన్ పవర్:** 2027లో తాను మళ్లీ పాదయాత్ర చేస్తానని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తెలిపారు. పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలు, లోక్సభ నియోజకవర్గాల పర్యవేక్షకుల భేటీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకొచ్చే అవకాశం లేదు. వచ్చే ఏడాది పార్టీ ప్లీనరీని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్నాం. ప్లీనరీలోనే పాదయాత్రతో పాటు పార్టీ రాజకీయ వ్యూహ నిర్ణయాలను ప్రకటిస్తాం" అని జగన్ పేర్కొన్నారు.

## జగన్ వ్యక్తిగత కార్యదర్శి, సాక్షి ఎడిటర్ నివాసాల్లో సిట్ సోదాలు

**విజయవాడ పెన్ పవర్:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పర్సనల్ సెక్రెటరీ నాగేశ్వర రెడ్డి, సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో సిట్ సోదాలు జరిపింది. గురువారం ఉదయం 7 గంటల నుంచి 11.30 వరకు జరిగిన సోదాలు చేసింది. మర్వోట్కపు. లిక్కర్ స్కాం కేసు నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పల కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. బుధవారం నాడు లిక్కర్ స్కాం కేసులో ధనుంజయ్ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డి గోవిందప్ప ల బెయిల్ పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసింది. బెయిల్ డిస్మిస్ చేయడంతో పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

## రూ.5 లక్షలు కట్టాలని కే ఏ పాల్ కు హైకోర్టు సూచన



**విజయవాడ పెన్ పవర్::** పాస్టర్ ప్రవీణ్ మృతి కేసు విషయంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన దాఖలు చేసిన పిల్ ను హైకోర్టు విచారించింది. ఆ కేసును సిబిఐ తో విచారణ జరిపించాలని పిల్ లో పాల్ కోరారు. ఆ వ్యాజ్యాన్ని ఆయన సదుద్దేశంతోనే దాఖలు చేశారన్న రుజువు కోసం కోర్టు రిజిస్ట్రీ వద్ద రూ. 5లక్షలు కట్టాలని సూచించింది. ఆ సొమ్ము చెల్లించిన తర్వాతే విచారణ ప్రారంభిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

## మంత్రాలయంలో తప్పిన పెను ప్రమాదం కూలిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్..



మంత్రాలయంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూలిపోయింది. అదృష్టవశాత్తు జనం ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. 40 వేల లీటర్ల సామర్థ్యం తో ఓవర్ హెడ్ ట్యాంక్ ను నిర్మించారు. ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ట్యాంక్ నాణ్యత ప్రమాణాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

## కూకట్ పల్లి పోలీసు స్టేషన్ దగ్గర చలివేంద్రం

**కూకట్ పల్లి: పెన్ పవర్:** సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిని దృష్టిలో పెట్టుకుని బాలానగర్ డివిజన్ లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు పోలీస్శాఖ, ఎన్జీవోల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛవేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని అని పోలీస్ స్టేషన్ ల దగ్గర స్వచ్ఛమైన నీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజేష్, ఎస్సైలు, స్వచ్ఛవేద ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు...

## మాజీ ఎమ్మెల్యే భర్త, వైసీపీ నేత హత్య కేసు పదకొండు మందికి యావజ్జీవ కారాగారశిక్ష

**కర్నూలు: పెన్ పవర్:** వైసీపీ నేత పత్తికొండ మాజీ ఇన్చార్జ్ చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో కర్నూలు జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మొత్తం 16 మంది నిందితుల్లో 11 మంది నిందితులకు యావజ్జీవ శిక్ష విధించింది. ఐదుగురిని నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి భర్త దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో సుధీర్ఘ విచారణ అనంతరం.. గురువారం 11 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కర్నూలు జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మద్దికుంట వెంకటరెడ్డి వాదనలు వినిపించారు. మరోవైపు కర్నూలు జిల్లా కోర్టు ఇచ్చిన సంచలన తీర్పు పట్ల దివంగత నారాయణరెడ్డి భార్య పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించారు. కోర్టు తీర్పుతో న్యాయస్థానాల పట్ల మరింత నమ్మకం పెరిగిందని చెప్పారు. కోర్టు ఇచ్చిన ఈ సంచలన తీర్పుతోనైనా తనలాంటి మరో మహిళకు అన్యాయం జరగకూడదని భావిస్తున్నట్లు తెలిపారు..

# దేశిని కోటి ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు...

**జమ్మికుంట: పెన్ పవర్:**గురువారం రోజున బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లందకుంట టెంపుల్ మాజీ చైర్మన్ దేశిని కోటి, ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పోన్నం ప్రభాకర్ గౌడ్ పేరుతో ప్రత్యేక పూజలు చేయించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా దేశిని కోటి, మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని మరియు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అని. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నాడని పోన్నం ప్రభాకర్ గౌడ్, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, సాయిని రవి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న,.మారెపల్లి బిక్షపతి, ఎలగందుల శ్వేత, శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం.



దిడ్డి రామ్మోహన్. కుదాడి రాజన్న. గుల్లి పూలమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, మర్రి రాంరెడ్డి, పంజాల అజయ్,ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, సజ్జాద్ మొహమ్మద్, పాతకాల రమేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ శాఖపై జగన్ వి తప్పుడు ప్రచారాలు



**తాడేపల్లి: పెన్ పవర్:** విద్యుత్ శాఖ పై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసేవన్నీ తప్పుడు ప్రచారాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గురువారం మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. యాక్సిస్, బ్రూక్ ఫీల్డ్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాల పై అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం లో సెకీ నుంచి రూ.2.49కి విద్యుత్ కొనుగోలు చేసామనేది పచ్చి అబద్ధమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ట్రాన్స్మిషన్ లాసెస్, ఇతర ఖర్చులన్నీ కలిపితే రూ. 5 పైనే ఖర్చు చేయాల్సి వస్తుందని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అత్యధిక విద్యుత్ వినియోగం జరిగే సమయంలో ఒత్తిడిని తట్టుకునేందుకు, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు యాక్సిస్ బ్రూక్ ఫీల్డ్ ఒప్పందాలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలతో రాయలసీమ ప్రాంతంలో 400 మోగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం ద్వారా పీక్ అవర్స్ లో కూడా యూనిట్ రూ.4.60కే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి హయాంలో 2022 లో రూ.5.12కు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే.. మా ప్రభుత్వం యూనిట్ విద్యుత్ ను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకున్నామని వివరించారు. 1,700 ఎకరాలను రైతుల నుంచి తీసుకుని వారికి ఏడాదికి రూ.31,000 కౌలు అందిస్తున్నామని అన్నారు. అంతేగాక రాష్ట్రానికి యాక్సిస్ ఎనర్జీ నుంచి 9 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం లభిస్తుందన్నారు. యాక్సిస్ ఎనర్జీ తన పెట్టుబడులను ఏపీలో పెట్టిందని దీని ద్వారా.. విద్యుత్ కొనుగోళ్లు చేస్తుండటం వల్ల ట్రాన్స్మిషన్ లాస్ లు లాంటివి ఉండవని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇటువంటి ఒప్పందాల ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై భారం లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని మంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల్ని తరిమికొట్టిన చరిత్ర జగన్ ది అయితే...., పెట్టుబడులు ఆహ్వానించి రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ ఉపాధి కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని మంత్రి గొట్టిపాటి కొనియాడారు.

**షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో దోపిడీ..**

.రాష్ట్రం విడిపోయిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ గా మార్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీకి అప్పగిస్తే.... 2019 – 2024 వరకు విద్యుత్ రంగాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో ఒక్క సంవత్సరంలోనే రూ.10,000 కోట్లు ఖర్చు చేసి... ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎఫ్.పీ.పీ.ఐ ఛార్జీల పేరిట వేసిన రూ.20,000 కోట్ల విద్యుత్ భారం ప్రస్తుతం ప్రజలపై పడిందన్నారు. దీనిని కూడా కూటమి ప్రభుత్వం వేసిందని అసత్య ప్రచారం చేస్తూ... బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటన్నింటిపైనా అసెంబ్లీ సాక్షిగా కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయం

వైద్యశాలలు వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వ్యవహరించాలి

పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలి

మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి.....

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**సూర్యాపేట: పెన్ పవర్:** నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రతి విభాగానికి అనుభావాజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# గాలి జనార్ధన రెడ్డి ఓవర్... నెక్స్ట్ ఎవరు...

**హైదరాబాద్, మే 8 పెన్ పవర్:** ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష పడింది. 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి సిబిఐ కోర్టు తుది తీర్పును వెల్లడించింది. జనార్ధన్ రెడ్డితో సహా ఐదుగురిని దోషులుగా నిర్ధారించింది. ఏడు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది. అయితే పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ.. పోగేసిన సంపదతో పోలిస్తే ఇది చాలా చిన్న శిక్ష. కానీ భారత శిక్షాస్మృతి ప్రకారం ఆయనకు ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇటీవల సిబిఐ కేసులలో తుది తీర్పు రావడం అరుదు. కానీ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వస్తున్న గాలి జనార్ధన్ రెడ్డికి ఈ స్థాయిలో శిక్ష పడడం అనేది నిజంగా షాకింగ్ ఇచ్చే అంశమే. ముఖ్యంగా ఇది గాలి జనార్ధన్ రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి షాకింగ్ పరిణామమే. ఇప్పుడు అందరి చూపు జగన్మోహన్ రెడ్డి సిబిఐ కేసులపై పడింది.గాలి జనార్ధన్ రెడ్డిపేరుకే కర్ణాటక బిజెపి నేత. ఆయన ఎప్పుడూ ఏపీ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటారు అని ఒక పేరు ఉంది. జగన్మోహన్ రెడ్డిని తన సొంత సోదరిగా చెప్పుకుంటారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిని తండ్రిగా భావిస్తారు. అయితే ఓబులాపురం మైనింగ్ కేసులు నమోదైన తరువాత గాలి జనార్ధన్ రెడ్డి తనకు ఎవరో తెలియదని జగన్ తప్పించుకున్నారు. అయితే సగటు రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి వారిద్దరి మధ్య ఉన్న బంధం తెలుసు. ఓబులాపురం మైనింగ్ అనుమతులు ఏ ప్రభుత్వంలో వచ్చాయి అన్న విషయం కూడా అందరికీ విధితమే. జనార్ధన్ రెడ్డి తనకు ఎవరు తెలియదు అన్నంత మాత్రాన ప్రజలు నమ్మే స్థితిలో మాత్రం లేరు.వాస్తవానికి 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవకపోతే.. గాలి జనార్ధన్ రెడ్డితో కలిసి పొలిటికల్ ప్లాన్ చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పటికే గాలి బ్రదర్స్ యువజన, శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని పెట్టారు. తేడా వస్తే గ్రేటర్ రాయలసీమ ఉద్యమం చేసి.. బళ్లారి ని కూడా కలిపి సొంత రాష్ట్రంగా ఏర్పాటు చేయించాలని ప్లాన్ చేశారు.



అయితే 2019లో బిజెపి అజేయమైన శక్తిగా మారింది. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అందుకే గాలి జనార్ధన్ రెడ్డి తన పార్టీని బిజెపిలో విలీనం చేశారు. మళ్లీ పార్టీ పెట్టారు. మరోసారి కూడా బిజెపిలోనే విలీనం చేశారు. అయితే ఇప్పుడు బిజెపిలో ఉన్నా.. గాలి జనార్ధన్ రెడ్డికి మాత్రం అక్రమ మైనింగ్ కేసులో శిక్ష పడడం జగన్మోహన్ రెడ్డి లాంటి వారికి ఆందోళన కలిగిస్తోంది2011లో అక్రమాస్తుల కేసుల్లో అరెస్ట్ అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్ధన్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. అత్యంత క్లిష్టమైన కేసుగా సిబిఐ అభివర్ణించింది. వ్యవస్థలను మేనేజ్ చేసుకుని ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా చివరకు గాలి జనార్ధన్ రెడ్డికి శిక్ష తప్పలేదు. ఇప్పుడు జగన్మోహన రెడ్డి అక్రమాస్తుల కేసులో అన్ని కళ్ళు ఎదుట కనిపిస్తున్నాయి. పైగా రాజకీయ ప్రత్యర్థులు స్ట్రాంగ్ అయ్యారు. వారికి కేంద్రం అండదండలు ఉన్నాయి. కచ్చితంగా గాలి జనార్ధన్ రెడ్డి కేసును పరిగణలోకి తీసుకుంటే మాత్రం.. జగన్మోహన్ రెడ్డికి శిక్ష పడడం ఖాయమని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆపరేషన్ సింధూర్... కంటిన్యూ...




**న్యూఢిల్లీ, మే 8, పెన్ పవర్:**
ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు భారతదేశం ఇచ్చిన సందేశం కేవలం ప్రారంభం మాత్రమే. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్, పీఓకేలో ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం ప్రదర్శించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. ఈ దాడిలో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడితో పాకిస్తాన్ దిగ్భ్రాంతికి గురైంది. అయితే, మిషన్ ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. దీని వల్ల పాకిస్తాన్ పై పొంచి ఉన్న ప్రమాదం ఇంకా తప్పలేదని స్పష్టమవుతోంది. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ 2.0 లో ఏదైనా జరగవచ్చు.ఉగ్రవాదాన్ని ఆశ్రయించే వారికి ఎలాంటి ఉపశమనం లేదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించారు. అయితే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇప్పటికీ మౌనంగా ఉన్నారు. భారతదేశం ఈ చర్య ద్వారా, పాకిస్తాన్ రాజకీయ, సైనిక నాయకత్వంపై ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది.భారతదేశం ఇప్పుడు కేవలం రక్షణ విధానంపైనే కాకుండా దాడి వ్యూహంపై కూడా పనిచేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్‌కు ప్రతిస్పందనగా మొదట ఉరి, తరువాత పుల్వామా, తరువాత బాలకోట్, ఇప్పుడు ఆపరేషన్ సింధూర్. ఇదంతా భారతదేశం మారిన సైనిక ఆలోచనను ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి, ఉగ్రవాద కర్మాగారం తన నేల నుండి పనిచేయలేమని, దానిని పనిచేయడానికి అనుమతిస్తే ఫలితం కేవలం ఖండించడం మాత్రమే కాదు, బలమైన సైనిక ప్రతిస్పందన కూడా అవుతుంది.ఈసారి పాకిస్తాన్‌ను ఒంటరి చేసే వరకు అంగీకరించబోమని భారతదేశం పూర్తి మూడ్‌లో ఉంది. అదే సమయంలో, బలూచ్‌లు పాకిస్తాన్ ప్రభుత్వంతో ఏమాత్రం సంతోషంగా లేరు. ఇది మాత్రమే కాదు, అక్కడి స్థానిక పోలీసులు కూడా ప్రభుత్వం, సైన్యం చర్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, పాకిస్తాన్ భూభాగాన్ని రెండు భాగాలుగా విభజించడానికి భారతదేశానికి ఇది ఒక సువర్ణావకాశం. ఏదైనా దేశం భారతదేశం వైపు కళ్ళు ఎత్తడానికి ధైర్యం చేస్తే, భారత సైన్యంలోని ప్రతి సైనికుడు మహాకాళుడి ఉగ్ర రూపాన్ని స్వీకరించడం ద్వారా దాని స్వంత భాషలో దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడనే బలమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి పంపుతుంది.బలూచిస్తాన్ పాకిస్తాన్‌కు చాలారోజులుగా కొరకరాని కొయ్యగా మారింది. దానిని ప్రపంచ దృష్టి నుండి దాచిపెడుతుంది. అయితే, ఆపరేషన్ సింధూర్ 2.0 లో, పాకిస్తాన్‌ను ఒకదానికొకటి వేరు చేయడం ద్వారా ఈ బాధాకరమైన అంశాన్ని పరిష్కరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ 2.0 లో 1971 యుద్ధం మాదిరిగానే బలూచిస్తాన్‌ను వేరు చేయడానికి భారతదేశం ప్రణాళిక వేయవచ్చు. దీని వలన ప్రపంచం మొత్తం భారతదేశం శక్తిని గుర్తిస్తుంది. పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్న చైనా, టర్కీ వంటి దేశాలు కూడా పూర్తిగా మౌనంగా ఉండిపోయాయి. కాబట్టి పాకిస్థాన్ ప్రజలకు ఈ విషయాన్ని గ్రహించడం చాలా ముఖ్యం.

# ఉగ్రవాదులతో పాకిస్తాన్ ఆర్మీ...

**ఇంత కంటే ఏం కావాలంటున్న భారత్**

**న్యూఢిల్లీ, మే 8, పెన్ పవర్:** పంచ దేశాల్లారా ఇదిగో సాక్ష్యం.. పాకిస్తాన్‌లో సైన్యానికి, టెర్రరిస్టులకు మధ్య ఎలాంటి తేడా లేదనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనం. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక వీడియోలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు బహిరంగంగా టెర్రరిస్టుల అంత్యక్రియల్లో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దృశ్యం పాకిస్తాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి చాటి చెబుతోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అసలు ముఖం మరోసారి బయటపడింది.పాకిస్తాన్ ఆర్మీకి చెందిన యూనిఫామ్ ధరించిన అధికారులు, టెర్రరిస్టుల అంతిమ యాత్రలో గౌరవంగా నిలబడి ఉండడం, వారి అంత్యక్రియల కార్యక్రమాలలో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సాధారణ సైనికులు పాల్గొనడం కాదు, ఉన్నత స్థాయి అధికారులు కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేస్తూ వారి మృతికి సంతాపం తెలుపుతున్నట్లు కనిపిస్తోంది.టెర్రరిస్టులకు పాకిస్తాన్ ఆర్మీ బహిరంగంగా మద్దతు తెలుపుతున్న ఈ దృశ్యం, అంతర్జాతీయ సమాజానికి ఒక హెచ్చరిక లాంటిది. ఉగ్రవాదంపై పోరాడుతున్నామని ప్రపంచానికి చెబుతున్న పాకిస్తాన్, వాస్తవానికి ఉగ్రవాదులను ప్రోత్సహిస్తోందని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ఇలాంటి ఘటనలు ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా పాకిస్తాన్ ఆర్మీ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు, వారికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు అనేక




నివేదికలు వెలువడ్డాయి. అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదంపై పోరాటం గురించి మాట్లాడే పాకిస్తాన్, తెర వెనుక ఉగ్రవాదులకు అన్ని విధాలా సహాయం చేస్తూ వస్తోంది. ఈ వీడియోతో ఆ వాదనలకు మరింత బలం చేకూరినట్లయింది.భారత్ ఎప్పటినుంచో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తోంది. సరిహద్దుల్లో చొరబాట్లు, దాడులు చేయిస్తుంది పాకిస్తాన్ ఆర్మీ శిక్షణ పొందిన టెర్రరిస్టులే అని అనేక సార్లు ప్రూఫ్ లతో సహా తెలిపింది. ఇప్పుడు ఈ వీడియో భారత వాదనలకు మరింత బలం చేకూరుస్తోంది. పాకిస్తాన్ ఆర్మీ, టెర్రరిస్టులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ వీడియో కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది.

# గొంతు కోసి మహిళ హత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** చంద్రయాన్ గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో కేశవగిరి ప్రాంతంలో ఉన్న ఒక ఇంట్లో నుండి మంటలు వస్తుండటం తో స్థానికులు 100 డయల్ చేసి మంటలను ఆర్పగా ఇంట్లో మహిళను గొంతు కోసి కాల్చిహత్య చేసినట్లు తెలిసింది. డివిజన్ నైట్ ఆఫీసర్ బండ్లగూడ ఇన్స్పెక్టర్ గురునాథ్ సంఘటన స్థలానికి చేరుకొన్నారు , సైబర్ క్రైమ్ డీసీపీ కవిత కూడా వచ్చి ఇది హత్య చేసి కాల్చినట్లుఅని నిర్ధారించారు. ఇంట్లో ఉన్న వస్తువులను వెదక గా ఆమె పేరు కేతవత్ బుజ్జి భర్త రూప్ల గా గుర్తించారు ఆమెకు ఒక కొడుకు అతను అప్పుడప్పుడు వచ్చి వెళుతుంటాడు మహిళ కూలి చేసుకొని బ్రతుకుతుంది అని తెలిసింది సంఘటన విషయం తెలుసుకొన్న చంద్రయాన్ గుట్ట ఇన్స్పెక్టర్ గోపి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు

# మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి గురువారం ఉదయం మరణించారు. అయన మృతి పట్ల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం తెలిపారు. హబ్సిగూడ లోని నివాసానికి వెళ్లి రాజిరెడ్డి పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వ్యక్తులే లక్ష్యంగా ""ఆపరేషన్ చబుత్రా""

**గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యం లో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు.**

**గోదావరిఖని పెన్ పవర్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ గారి పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా ను నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న 60 మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.
ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ...ఆ కారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా వీధుల్లో తిరిగరాదని తెలిపినారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళలో ఆ కారణంగా బయటికి వెళ్లకుండా చూడాలని తెలపడం జరిగింది. యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి పూట బయట తిరుగుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది. ఆపరేషన్ చభుత్ర లో పట్టుబడిన వారి యొక్క వెహికల్స్ ను స్వాధీనం చేసుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి తెలిపినారు. ఈ యొక్క ఆపరేషన్ చభుత్ర లో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు..

# పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించండి...

**గోదావరిఖని ఏసిపి మడత రమేష్.**

**కమాన్ పూర్: పెన్ పవర్:**ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీకి చెందిన స్పందన పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.
క్రమశిక్షణతో బాగా చదివి మీ లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. తను చాంబర్లో ఇటీవల ఎస్ఎస్సి పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో చదువుపై పట్టు పెంచుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్ బాగుండాలంటే విద్యార్థిని విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని అప్పుడే చదువుపై శ్రద్ధ అలవాటు ఉందని అన్నారు. యోగ క్రీడల ద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. పిల్లలు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.తనయ 575, ఏ. భాను శ్రేయ 567, ఎం.అక్షర 562, కే.శ్రీజ 561, ఏ.ప్రభాస్ 559, ఈ. స్ఫూర్తి 554, ఏ.ప్రణవ్ 538, ఎన్. శ్రీ హర్షిని 536, సిహెచ్.ఆశ్రిత 528, యు.అనన్య, పి.వినయ్ 524, వి.ఆశ్రిత 511 శాలువాతో ఏసిపి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదెల యాదవ్, ప్రిన్సిపాల్ ఆర్.రవీందర్ రావు, ఉపాధ్యాయులు సుహాసిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

**కొడిమ్యాల: పెన్ పవర్:**జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెప్యాల గ్రామం లో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు , మరియు ట్రాఫిక్ నియమాలు, మూఢ నమ్మకాలు గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, మరియు షీ టీం పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్ఐ సందీప్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.ˆయువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.
గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి.. ఇకపై మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ చరిత్రలో తొలిసారి మూడు ఫార్మాట్ లను ముగ్గురు కెప్టెన్లు నడిపించనున్నారు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం (మే 7) టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటికే టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకున్న హిట్‌మ్యాన్ వన్డేల్లో కొనసాగుతానని తెలిపాడు. దీంతో రోహిత్ కేవలం వన్డేల్లో మాత్రమే కెప్టెన్సీ చేయనున్నాడు. రోహిత్ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలని డిసైడయ్యాడని, అప్పటిదాకా ఫిట్‌గా ఉండేందుకే టెస్టులకు వీడ్కోలు ప్రకటించాడని అతని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీంతో రోహిత్ ను 2027 వన్డే వరల్డ్ కప్ వరకూ కెప్టెన్సీ నుంచి తొలగించే అవకాశాలు దాదాపుగా లేవు. టీ20 క్రికెట్ లో సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్ గా కొనసాగుతున్నాడు. భారత యువ జట్టు సూర్య కెప్టెన్సీలో తిరుగులేని జట్టుగా దూసుకెళ్తుంది. సూర్య వన్డే, టెస్ట్ ఫార్మాట్ లలో ఆడడం లేదు. అతన్ని కేవలం టీ20 ఫార్మాట్ లోనే కొనసాగుతున్నాడు. 2026 టీ20 వరల్డ్ కప్ కు సూర్య కెప్టెన్ గ ఆకొనసాగడం ఖాయంగా కనిపిస్తుంది. టెస్ట్ కెప్టెన్సీని రోహిత్ శర్మ, సూర్య చేపట్టే అవకాశాలు లేవు. దీంతో ఇప్పుడు కొత్త టెస్ట్ కెప్టెన్ ఎవరనే విషయంలో ఆసక్తి నెలకొంది. రోహిత్ రిటైర్మెంట్ తర్వాత వచ్చే నెలలో ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు టెస్టుల సిరీస్‌లో ఇండియాకు కొత్త కెప్టెన్ ఎంపిక అనివార్యమైంది. జూన్ 20న మొదలయ్యే ఈ టూర్ కోసం సెలెక్టర్లు వారంలో టీమ్‌ను ప్రకటించనుండగా.. కెప్టెన్సీ రేసులో బుమ్రా, రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ ఉన్నారు. ప్రస్తుత వైస్ కెప్టెన్ బుమ్రాకు ఇప్పటికే కొన్ని మ్యాచ్‌ల్లో జట్టును నడిపించిన అనుభవం ఉంది. కానీ, ఫాస్ట్ బౌలర్ కావడం, తరచూ గాయాలు అవుతున్నందున బుమ్రాను ఫుల్‌టైమ్ కెప్టెన్ చేసే విషయంలో సెలెక్టర్లు, బోర్డు పెద్దలు వెనకడుగు వేస్తున్నారు. బ్యాటర్‌గా పంత్‌లో నిలకడ లేకపోవడం ప్రతికూలం కానుంది. ఈ నేపథ్యంలో రాహుల్, గిల్‌లో ఒకరికి పగ్గాలు అప్పగించే చాన్స్ కనిపిస్తోంది. దీంతో భారత క్రికెట్ లో తొలిసారి మూడు ఫార్మాట్లలో ముగ్గురు కెప్టెన్లను చూడబోతున్నాం.

# ప్లే ఆఫ్స్‌కు ముందు ఢిల్లీ సూపర్ ప్లాన్.. బ్రూక్ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ కు ముందు కీలక మార్పు చేసింది. ఐపీఎల్ 2025లో సీజన్ లోని మిగిలిన మ్యాచ్ లకు హ్యారీ బ్రూక్ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన సెదికుల్లా అటల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ప్రకటించింది. బుధవారం (మే 7) ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ స్థానంలో ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్ సెడికుల్లా అటల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్?పై బీసీసీఐ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అర్ధాంతరంగా ఐపీఎల్ నుంచి తప్పుకోవడంతో బ్రూక్ పై రెండేళ్ల పాటు ఐపీఎల్?లో ఆడే అవకాశం లేకుండా బ్యాన్ చేసింది. దీని ప్రకారం ఈ ఇంగ్లీష్ యువ బ్యాటర్ 2025, 2026 ఐపీఎల్ సీజన్స్?లో ఆడడానికి వీలు లేదు. వేలంలో ఫ్రాంచైజీలు ఆటగాళ్లను కొనుగోలు చేసిన తర్వాత.. ఆ ఆటగాడు గాయపడితే తప్ప ఇతర ఏ కారణంతో విదేశీ ఆటగాళ్లు వైదొలిగినా రెండేళ్ల నిషేధం తప్పదని ఐపీఎల్ నియమనిబంధనల్లో స్పష్టంగా ఉంది. ఈ రూల్ విధించిన తర్వాత నిషేధం ఎదర్కొన్న తొలి ఆటగాడు బ్రూక్. దీంతో ఐపీఎల్ తదుపరి రెండు సీజన్ లలో బ్రూక్ స్థానంలో అటల్ కొనసాగనున్నాడు. అటల్ గత ఏడాది కాలంగా ఆఫ్ఘనిస్తాన్ లో అత్యంత నిలకడైన బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు ఈ టాపార్డర్ బ్యాటర్ టీ20 ఫార్మాట్ లలో 49 మ్యాచ్‌లు ఆడి 13 హాఫ్ సెంచరీలతో 34 సగటుతో 1507 పరుగులు చేశాడు. 2023లో కాబూల్ ప్రీమియర్ లీగ్ లో ఒకే ఓవర్‌లో 48 పరుగులు చేసి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు. ఈ మ్యాచ్ లో అటల్ కేవలం 56 బంతుల్లో 118 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. గత సంవత్సరం, ఆసియా క్రికెట్ కౌన్సిల్ మెన్స్ టీ20 ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్ విజయంలో అటల్ కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో 5 మ్యాచ్‌ల్లో 368 పరుగులతో టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ ప్లే ఆఫ్స్ రేస్ లో ఉంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో ఉంది. వారి తదుపరి మ్యాచ్ మే 8న గురువారం పంజాబ్ కింగ్స్‌తో ఆడాల్సి ఉంది. మరికాసేపట్లో ఈ మ్యాచ్ జరగనుంది. మరి ఈ మ్యాచ్ ప్లేయింగ్ 11లో ఢిల్లీ క్యాపిటల్స్ అటల్ కు ఛాన్స్ ఇస్తారో లేదో చూడాలి.

# అదే టైమ్ కు... రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ, రోహిత్

**హఠాత్తుగా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్**

**సాయంత్రం 7 గంటల 29 నిమిషాలకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన**

**ఐదేళ్ల క్రితం సరిగ్గా ఇదే సమయానికి టెస్టులకు వీడ్కోలు పలికిన ధోనీ**

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బుధవారం హఠాత్తుగా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. సోషల్ మీడియా వేదికగా తాను రెడ్-బాల్ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. హిట్‌మ్యాన్ నిర్ణయం అభిమానులను షాక్ గురి చేసింది. అయితే, యాదృచ్ఛికంగా రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సమయం, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ లాంగ్ ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన సమయం ఒకటే కావడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మహీ కూడా సైలెంట్‌గా సాయంత్రం వేళ సోషల్ మీడియా ద్వారా రెడ్-బాల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ధోనీ 2020లో ఏ క్షణాన రిటైర్మెంట్ ప్రకటించారో సరిగ్గా బుధవారం నాడు అదే సమయానికి (19:29 గంటలు) రోహిత్ కూడా తన టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. ఈ ఇద్దరూ సొంత గడ్డపై వాంఖడే స్టేడియంలో, విదేశీ గడ్డపై మెల్‌బోర్న్‌లో తమ చివరి టెస్టులు ఆడడం గమనార్హం. "హలో ఎవ్రీ వన్... నేను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నానని మీతో పంచుకోవాలనుకుంటున్నాను. వైట్ డ్రెస్‌లో నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం నాకు దక్కిన గౌరవం. సంవత్సరాలుగా నాపై మీ అందరి ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు" అని రోహిత్ టీమిండియా టెస్ట్ క్యాప్ ఫొటోతో తన టెస్ట్ రిటైర్మెంట్‌పై సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశాడు. కాగా, రోహిత్ సారథ్యంలో భారత జట్టు 24 టెస్టులు ఆడింది. ఇందులో భారత్ 12 టెస్టుల్లో విజయం సాధించగా... తొమ్మిదింట్లో పరాజయం పాలైంది. మూడు డ్రాగా ముగిశాయి. టెస్టుల నుంచి రిటైర్ అయిన రోహిత్ వన్డేల్లో మాత్రం కనిపించనున్నాడు. ఇక, గతేడాది జరిగిన ఐసీసీ టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత పొట్టి ఫార్మాట్ నుంచి కూడా హిట్‌మ్యాన్ వైదొలిగిన విషయం విదితమే.




# కత్రినా కూడా వెయిట్ చేస్తుందట..!



**జినాల్ జోషి ఒక ఫ్రేమ్ కోసం చాలా గ్లామ్**



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ఇప్పుడు అంతగా ఫాం లో లేదు కానీ ఒకప్పుడు అమ్మడు బాక్సాఫీస్ ని షేక్ చేసిన విషయం తెలిసిందే. బీ టౌన్ ఆడియన్స్ డ్రీం గర్ల్ గా కత్రినా అదరగొట్టేసింది. 2003 భూమ్ సినిమాతో బాలీవుడ్ కెరీర్ మొదలు పెట్టిన అమ్మడు ఇప్పటికీ అదే క్రేజ్ కొనసాగిస్తుంది. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ కాస్త దూకుడు తగ్గినా కత్రినా పాపులారిటీ మాత్రం అలానే ఉంది. అంతకుముందు ఏడాదికి 2, 3 సినిమాల్లో నటించిన కత్రినా కైఫ్ ఇప్పుడు ఒకటి మాత్రమే చేస్తుంది. లాస్ట్ ఇయర్ మెర్రీ క్రిస్ మస్ తో అలరించిన కత్రినా కైఫ్ నెక్స్ట్ హౌజ్ ఫుల్ 5 తో రాబోతుంది. పెళ్లైనా ఆమె గ్లామర్ విషయంలో ఏమాత్రం తగ్గట్లేదు. ఐతే ఆఫ్టర్ మ్యారేజ్ అమ్మడు సెలెక్టెడ్ సినిమాలే చేస్తుంది. ఐతే ఈమధ్య బాలీవుడ్ హీరోయిన్స్ అంతా కూడా పాన్ ఇండియా మోజులో పడ్డారు. అందుకే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమాల వైపు చూస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ భామలు అలియా భట్, దీపిక పదుకొనె, దిశా పటాని, కియరా అద్వాని, జాన్వి కపూర్ ఇలా అందరు కూడా బాలీవుడ్ నుంచి టాలీవుడ్ షిఫ్ట్ అయ్యారు. ఇక్కడ సినిమా ఛాన్స్ వస్తే మాత్రం అసలు వదులుకోవట్లేదు. ఐతే వీళ్లందరి కన్నా ముందే కత్రినా కైఫ్ తెలుగు ఆడియన్స్ కు పరిచయం ఉంది. భూమ్ తర్వాత అమ్మడు రెండో సినిమానే తెలుగులో వెంకటేష్ తో కలిసి మల్లీశ్వరి సినిమా చేసింది. బాలకృష్ణతో అల్లరి పిడుగు సినిమా కూడా చేసింది. తెలుగులో రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇటు వైపు చూడని కత్రినా ఇన్నాళ్లకు మళ్లీ టాలీవుడ్ మీద ఆసక్తి చూపిస్తుందని తెలుస్తుంది. కత్రినా ఓకే అనాలే కానీ మన మేకర్స్ ఆమెను ఒప్పించి స్టార్ సినిమాలో చేయించేస్తారు. ఐతే ఏ సినిమా పడితే ఆ సినిమా కాకుండా మంచి బజ్ ఉన్న సినిమా.. పాన్ ఇండియా మొత్తం ఊపేసే సినిమా చేయాలని కత్రినా భావిస్తుంది. అలాంటి అవకాశం వస్తే మాత్రం వెంటనే యెస్ చెప్పేయాలని చూస్తుందట. మరి ఇన్నేళ్ల తర్వాత కంత్రినాని మళ్లీ తెలుగు తెర మీదకు తెచ్చే ప్రయత్నం ఎవరు చేస్తారన్నది చూడాలి. కత్రినా టాలీవుడ్ ఎంట్రీ కోసం అమ్మడి ఫ్యాన్స్ కూడా ఎగ్జైటింగ్ గా ఉన్నారు.



**ఆకాంక్ష సింగ్ ఒక ఫ్యాషన్ ట్రెండ్ సెట్టర్ కూడా అయిన బహుముఖ నటి**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com